

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



Voice of the leader

ఐదేళ్లలో అభివృద్ధిలో కంటే డ్రగ్స్‌లో ఏపీ ప్రాచుర్యం పొందింది. దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన దాని మూలాలు ఏపీలో బయటపడటం బాధాకరమన్నారు. గంజాయితో కాకినాడ పోలీసులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై వైసీపీ ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. గంజాయి రవాణా వెనుక సూత్రధారి ఎవరో తేల్చాలి.

- నారా చంద్రబాబునాయుడు

యథా జగన్.. తథా పోలీసులు
మండిపడ్డ టీడీపీ యువనేత లోకేష్ 2

జగన్‌ది విపరీత మనస్తత్వం: వర్ల 6

జగన్ జమానాలో పేదలకు అందని ద్రాక్షగా వైద్యం
- ఆనంద్ సూర్య ధ్వజం 7

# మహా మేతగాడు!



- దెందులూరులో అబ్బయ్య దర్జా దందా
- విచ్చలవిడిగా సాగుతున్న అ.చౌ అవినీతి
- సాఫ్ట్‌వేర్ పనోడి రాజకీయ విలాసం..
- మాఫియా స్టార్టప్‌గా అబ్బయ్య అండ్ కో
- ఇదీ అదీ అని లేకుండా అన్నిట్లోనూ అక్రమాలు
- జగన్ అండే అబ్బయ్య దందా..
- కుర్ర ఎమ్మెల్యే ఆస్తి 700 కోట్ల పైమాటే..

కుర్రాడు. సింపుల్‌గా ప్యాంట్ షర్ట్ వేస్తాడు.

ఎవరెదురొచ్చినా -మెత్తగా నవ్వుతాడు. ఎవరు పలకరించినా -కరచాలనం చేస్తాడు. సాఫ్ట్‌వేర్ ఫీల్డ్ వదిలేసి -సొంతంగా స్టార్టప్ పెట్టుకున్నాడు. దానిపేరు -అబ్బయ్య అండ్ కో. కాలం కలిసొచ్చింది. వైసీపీ చేయందించింది. దెందులూరు ఆశీర్వదించింది. రాజకీయం ఎమ్మెల్యే పీఠమేసింది. అధికారం అతనిలో కాంక్ష పెంచింది. కట్ చేస్తే -దెందులూరుకి దరిద్రం పట్టింది. అబ్బయ్యను అదృష్టం కౌగిలించుకుంది. 700 కోట్లకు ఆస్తిపరుడ్ని చేసింది.

ఇప్పుడు..

- అబ్బయ్య చౌదరి ఉరఫ్ అ.చౌ! అతగాడు మహా మేతగాడు. జలగన్న నీడలో బలిసిన జలగ.

5

19

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



సిద్ధం సభకోసం ఇంటర్ పరీక్ష రద్దుచేశారు. జిల్లాలో స్కూళ్లకు సెలవిచ్చారు. చెట్లు నరికేసి, కాల్వలు మూసేసి సిద్ధం సభకు రహదారులు సిద్ధం చేశారు.

అయ్యవార్లు వస్తుంటద్రట
సభాసదులు సన్నద్ధం..
పిల్లగాళ్ల పరీక్షలు
నిర్వహణే నిషిద్ధం!

చెట్లు కూల్చి కాల్వ పూడ్చి
పరిచినారు బాటలు..
విశృంఖల వైసీపీ
అధికారపు మూకలు!!

బస్సులెక్కి వస్తున్నరు
సభకేగెడు జనాలు..
బడులుమాని ఆడుతుంద్రు
ఇంటికాడ పిలకాయలు!!

ఇంకెప్పుడు చూడలేము
ఇంత గొప్ప సీయం..
ఇకపైనా చూడబోము
మురికికంపు రాజకీయం..!

-మహాదేవ

## రాష్ట్రానికి తలవంపులు

- గంజాయి స్మగ్లింగ్‌లో పోలీసులు పట్టుబడటంపై చంద్రబాబు వ్యాఖ్య
- ఈ రాకెట్ వెనుక ఉన్న నేతలెవరో చెప్పాలని డిమాండ్
- అభివృద్ధి కన్నా డ్రగ్స్‌లోనే ఏపీ పేరు ఎక్కువగా వినిపిస్తోందని ఆవేదన



2

## ఇది జగన్ మోసం

- ఆందోళన, అధైర్యం వద్దు
- టీడీపీ, జనసేన ప్రభుత్వం రాగానే మొత్తం టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్
- మళ్లీ అప్రెంటిస్ విధానం జగన్నాటకంలో భాగమే
- ఈ అన్యాయాన్ని సరిదిద్దుతాం
- బహిరంగ లేఖలో నిరుద్యోగులకు లోకేష్ హామీ



2

## నమ్మించి మోసం చేయడంలో జగన్ దిట్ట

- టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి
- మీ సేవ నిర్వాహకులు, ఆశావర్కర్లకు అచ్చెన్నాయుడు హామీ
- టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు

6

## బాసటగా ఉంటాం

- పార్టీ మీకు తోడుగా ఉంటుంది
- కష్టమొస్తే అండగా నిలబడతాం
- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

4



### హైదరాబాద్‌లో గంజాయి అమ్ముతూ..

## పట్టుబడ్డ ఏపీకి చెందిన ఇద్దరు పోలీసులు




హైదరాబాద్‌లోని బాచుపల్లిలో శుక్రవారం తెల్లవారు జామున సంచలనం చోటుచేసుకుంది. గంజాయి స్మగ్లింగ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు బాలానగర్ పోలీసులకు పట్టుబడ్డారు. కారులో గంజాయి తరలిస్తూ అడ్డంగా దొరికిపోయారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా డ్యూటీకి సెలవు పెట్టి మరీ గంజాయి దందాకు తెరలేపారు. ముందస్తు సమాచారం అందడంతో తెలంగాణ పోలీసులు తనిఖీ చేపట్టడంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లిలో గంజాయి అమ్మేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారంటూ సమాచారం అందడంతో బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున వాహనాల తనిఖీ చేపట్టారు. దీంతో ఓ కారులో 22 కిలోల గంజాయి బయటపడింది. ఆ కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. విస్తుపోయే విషయం బయటపడింది. వారిద్దరూ ఏపీ పోలీస్‌శాఖకు చెందిన వారని, కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సాగర్ పట్నాయక్, శ్రీనివాస్‌గా తేలింది. విధులకు సెలవు పెట్టి మరీ గంజాయి దందాకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి వారిద్దరినీ బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు.



# రాష్ట్రానికి తలవంపులు

- గంజాయి స్మగ్లింగ్‌లో పోలీసులు పట్టుబడటంపై చంద్రబాబు వ్యాఖ్య
- ఈ రాకెట్ వెనుక ఉన్న నేతలెవరో చెప్పాలని డిమాండ్
- అభివృద్ధి కన్నా డ్రగ్స్‌లోనే ఏపీ పేరు ఎక్కువగా వినిపిస్తోందని ఆవేదన

అమరావతి: పోలీసులే గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడటం రాష్ట్రానికి అవమానకరమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. హైదరాబాదులో ఇద్దరు ఏపీ పోలీసులు డ్రగ్స్ అమ్ముతూ పట్టుబడిన ఘటనపై ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందించారు. దురదృష్టవ శాత్తు గత నాలుగున్నరేళ్లుగా ఏపీ పేరు అభివృద్ధిలో కంటే డ్రగ్స్ విషయంలోనే ఎక్కువగా వినిపిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. తాజాగా కాకినాడకు చెందిన ఇద్దరు పోలీసులు హైదరాబాదులో అరెస్టుకావడం తీవ్ర ఆందోళనకర అంశమని, రాష్ట్రానికి తలవంపులు తెచ్చేఘటన అని విమర్శించారు. ఈ విచారకరమైన ఘటన వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, వైసీపీ ప్రభుత్వం ఒక కీలకమైన ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఈ రాకెట్ వెనుక ఉన్న సూత్రధారి ఎవరు... ఎవరెవరు నేతలు ఇందులో ఉన్నారో చెప్పాలంటూ చంద్రబాబు ట్వీట్‌చేశారు.

### జగనే వారికి స్ఫూర్తి: బుద్ధా

హైదరాబాదులో నిర్వహించిన యాంటీ డ్రగ్ ఆపరేషన్‌లో ఇద్దరుఏపీ పోలీసులు పట్టుబడడంపై టీడీపీ నాయకుడు బుద్ధా వెంకన్న కూడా స్పందించారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలో తేలాల్సిందేనని విమర్శించారు. హైదరాబాదులోని బాచుపల్లిలో 22కేజీల గంజాయిని తీసుకెళుతున్న వాహనాన్ని పట్టుకున్నారు. ఆరా తీస్తే కాకినాడలో పనిచేస్తున్న ఒక హెడ్‌కానిస్టేబుల్,



మరో కానిస్టేబుల్ సిక్ లీవు పెట్టి మరీ ఈదందాను నడిపిస్తున్నారని తేలింది. జగన్‌రెడ్డి నుంచి స్ఫూర్తి పొంది ఉంటారు"అంటూ బుద్ధా వెంకన్న వ్యంగ్యం ప్రదర్శించారు.

# యథా జగన్.. తథా పోలీసులు

- జగన్‌మోసపు వైకాపా పాలనలో గంజాయి స్మగ్లర్లు, కిడ్నాపర్లుగా మారిన పోలీసులు
- పోలీసులను అలా మార్చింది నేరస్థులైన పాలకులే
- ఆర్థిక ఉగ్రవాది పాలనలో రాజ్యమేలుతున్న అరాచకం
- మండిపడ్డ టీడీపీ యువనేత లోకేష్

అమరావతి: రాష్ట్రంలోని జగన్ మోసపు వైసీపీ పాలన పోలీసులను గంజాయి స్మగ్లర్లు, కిడ్నాపర్లుగా మార్చిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఆర్థిక ఉగ్రవాది జగన్ పాలకుడు కావడంతో రాష్ట్రంలో వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని మండి



పడ్డారు. ఆర్థిక నేరాల్లో ఆరితేరిన గజదొంగ జగన్ ముఖ్యమంత్రి కావడంతో కొంతమంది పోలీసులూ దొంగలు, స్మగ్లర్లు, కిడ్నాపర్లుగా మారుతున్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ ఖాకీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యాలుగా వాడటంతో వారికీ నేరాలు అలవాటైపోయాయి. సీఐడీని కిడ్నాప్‌లు, బెదిరింపులకి పాలకులే వినియోగిస్తుండడంతో తాము ఏం చేసినా అడిగేవారు లేరని పోలీసులు ముఠాలుగా ఏర్పడి స్మగ్లింగ్,కిడ్నాపులకు పాల్పడడం పోలీసు వ్యవస్థ గౌరవాన్ని మంటగలిపింది. కర్నూల్ డీఐజీ ఆఫీసులో ఎస్సైగా పని చేస్తున్న సుజన్ ఓ ముఠాని ఏర్పాటుచేసి ఏపీ సీఐడీ బృందం పేరుతో ఐటీ కంపెనీ యజమానిని కిడ్నాప్ చేసి ఇటీవల హైదరాబాద్ పోలీసులకి చిక్కిన ఘటన ఆందోళన కలిగించింది. అది మర్చిపోకముందే గంజాయి స్మగ్లింగ్‌చేస్తూ ఇద్దరు పోలీసులు పట్టుపడటం రాష్ట్రానికే తలవొంపులు తెచ్చింది. గంజాయి మాఫియాకి ఏపీ సర్కారు పెద్దల అండదండలున్నాయని తెలిసిన పోలీసులు గంజాయి స్మగ్లర్ల అవతారం ఎత్తారు. 22కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితిని వెల్లడిస్తోందని ఒక ప్రకటనలో లోకేష్ దుయ్యబట్టారు.

# ఇది జగన్ మోసం

- ఆందోళన, అధైర్యం వద్దు
- టీడీపీ, జనసేన ప్రభుత్వం రాగానే మొత్తం టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్
- మళ్లీ అప్రెంటిస్ విధానం జగన్నాటకంలో భాగమే
- ఈ అన్యాయాన్ని సరిదిద్దుతాం
- బహిరంగ లేఖలో నిరుద్యోగులకు లోకేష్ హామీ

అమరావతి: టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి రాష్ట్రంలో ఖాళీ గా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీ చేస్తామని నిరుద్యో గులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. జగన్ మోసంతో నిండా మునిగిన నిరుద్యోగులు ఆందోళన చెందవద్దు, అధైర్యపడొద్దం టూ శుక్రవారం లోకేష్ బహిరంగలేఖ రాశారు. త్వర లో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుంది.. ఖాళీ టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీచేస్తుందని హామీ ఇచ్చారు. 2019 ఎన్నికలకి ముందు అధికారంలోకి రాగానే 23 వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటిస్తానని జగన్ హామీ ఇచ్చాడు. నమ్మి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ఐదేళ్లపాటు మరిచిపోయాడు. తీరా పదవి నుండి దిగిపోయే ముందు 6వేల ఉపా ధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ వేస్తున్నానంటూ జగన్ మరోసారి చేస్తున్న మోసాన్ని గుర్తించండి. 2013లో రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని మళ్లీ తేవడం జగన్ నాటకంలో భాగమే. 2019 ఎన్నికల ముందు డీఎస్సీ హామీ ఇచ్చాడు, 2024 ఎన్నికలొస్తున్నప్పుడు ఆ హామీ ని అమలు చేస్తానంటున్న జగన్ మాయమాటలు నమ్మొద్దు నిరుద్యోగులారా అని లోకేష్ హితవు పలికారు.

### మరోసారి నిరుద్యోగుల్ని వంచించే కుట్రే

ఎన్నికలు దగ్గర పడుతున్నప్పుడు డీఎస్సీ నోటిఫికేష న్ ఇస్తే, ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కనీసం పరీక్ష నిర్వహణ కూడా సాధ్యం కాదు. ఇటువంటి పరిస్థితుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ అంటే మరోసారి నిరుద్యోగుల్ని వంచించే కుట్రే. ఎన్టీఆర్, చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వాలు ఇప్పటివరకూ 1,70,000 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత దక్కించుకున్నాయి. ఇదే అనుభవంతో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. కొత్త పోస్టులు భర్తీ చేయకపోగా, ఉన్న పోస్టులు ఎత్తేసేందుకు జగన్ ప్రభుత్వం తెచ్చిన 117 జీవో



వల్ల 65 వేల పోస్టులు రద్దయిపోయాయి. వేల టీచరు పోస్టుల్ని మాయం చేసిన జగన్నాటక జీవో 11 ఎత్తేస్తాం. 2013లో రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని అమలుచేస్తూ జగన్‌చేస్తోన్న అన్యాయాన్ని సరిదిద్దుతాం. అప్రెంటిస్ విధానం రద్దుచేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమ లు చేస్తాం. 2014, 2019లో రెండు మెగా డీఎస్సీల ద్వారా 16,790 నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు మళ్లీవస్తున్నారు. జగన్ మోసం తో నిరాశ చెందకుండా డీఎస్సీకి ఇప్పటి నుంచే సిద్ధం అవ్వాలని నిరుద్యోగులకు లోకేష్ పిలుపు ఇచ్చారు.

### ఒక్క పోస్టూ భర్తీ చేయలేదు

ఎన్నికల ముందు ఉపాధ్యాయ పోస్టుల్లో 23 వేల ఖాళీలు ఉన్నాయన్న జగన్, ఎన్నికల తరువాత 18 వేల ఖాళీలే అని మాట మార్చాడు. ఖాళీగా ఉన్న 8,366 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. చివరికి 6 వేల పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ ఎలక్షన్ డ్రామా మొదలుపెట్టారు. ఏపీలో 50వేల టీచర్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో కేంద్రం వెల్లడిం చింది. ఐదేళ్లకి ముందు 23 వేలు పోస్టులుంటే, జగన్ పాలనలో ఒక్క పోస్టూ భర్తీ చేయలేదు, ఈ కాలంలో రిటైరయిన పోస్టులు కలిపితే రెండింతలు కావాలి. అయితే జగన్ మాయతో వేల టీచర్ పోస్టులు గల్లంత య్యాయి. దీనిపై నిరుద్యోగ యువతకు జగన్ సర్కారు సమాధానం చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

# జయహెూ బీసీ

"స్వార్థం వివిధ రూపాలను తీసుకుంటుంది. కొన్నిసార్లు కులం.. కొన్నిసార్లు మతం".

సామాజిక సంస్కరణపట్ల తిరుగులేని నిబద్ధత చూపించి.. అణగారిన వర్గాల సాధికారతకు పునాది వేసిన జ్యోతిబా పూలె మాటలివి. మహాత్ముడు చేసిన హెచ్చరికను నిజం చేస్తూ -అధికారపక్ష వైసీపీ బీసీలను రాజకీయ స్వార్థానికి తురుపుముక్క చేస్తోంది. ఐదు కోట్ల జనాభాలో 50 శాతంగా విస్తరించివున్న బీసీలను ప్రసన్నం చేసుకుంటే -ఎన్నికల గెలుపు నల్లేరుపై నడక అన్నది వైసీపీ ఎత్తుగడ. బీసీలంటే బాక్వార్డ్ క్లాసెస్ కాదు బ్యాక్ బోన్ క్లాసెస్ అని గత ఎన్నికలకు ముందు బీసీలను ఆకాశానికెత్తిన జగన్ -ఐదేళ్ల పాలనలో బీసీల వెన్ను విరిచారు. ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి బీసీలకు దగా చేశారు. తిరిగి ఎన్నికల తరుణం ఆసన్నమయ్యేసరికి -మళ్లీ బీసీ పాటందుకోవడం చూస్తుంటే.. "స్వార్థం వివిధ రూపాలను తీసుకుంటుంది. కొన్నిసార్లు కులం.. కొన్నిసార్లు మతం" అన్న జ్యోతిబా మాటలు గుర్తుకురాకపోవు.

నిజానికి -పూలే సిద్ధాంతాలను ఆచరణలో చూపిన మహనీయుడు ఎన్టీ రామారావు. బడుగువర్గాల సముద్ధరణే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి..ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బీసీలను ప్రాధాన్యతా స్థానంలో నిలబెట్టారు. ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా.. వంద అడుగులు ముందుకేసిన తెలుగుదేశం సారథి చంద్రబాబు బీసీలకు విధాన నిర్ణయాధికారాల్లో స్థానం కల్పించాడు. బీసీలకు గౌరవప్రదమైన హెూదా కల్పించాలన్న చంద్రబాబు తపన, వ్యక్తినుంచి వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లాన్న ఆకాంక్ష.. వెరసి ప్రభుత్వ ప్రాధాన్యతా వర్గం బీసీ అయ్యింది. బీసీలు బహుముఖీనంగా తమంత తాము పరిపుష్టి సాధనకు పునాధులు పడ్డాయి. -బీసీలకు వెయ్యికోట్లకు పైనే 'స్వయం ఉపాధి' దొరికింది. 4వేల కోట్లకు పైగా 'ఆదరణ' లభించింది. చంద్రబాబు హయాంలోనే బీసీ కార్పొరేషన్‌కు పెద్దఎత్తున నిధులు కేటాయించి.. 165 కోట్లతో 1187 బీసీ కమ్యూనిటీ హాళ్లు, 56.47 కోట్లతో 12 బీసీ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మొత్తంగా బీసీ వర్గాల్లో సాధికారత స్ఫూర్తి రగిలింది. అలా.. బీసీ వర్గాలకు చంద్రబాబే వెన్నుముక. బీసీల పక్షపాతి -చంద్రబాబు.

గద్దెనెక్కిన జగన్‌కు అదే నచ్చలేదు. బీసీలపట్ల నయవంచన ప్రదర్శించాడు. బీసీల శ్రేయస్సుకు కృషి చేస్తున్నట్టు నటిస్తూనే.. ఐదేళ్ల పాలనా కాలంలో బడుగువర్గాల నడ్డి విరిచాడు. పీకమొక్కే వరకూ బీసీలను తన వెన్నెముక చేసుకున్న జగన్.. ఐదేళ్లలో ఆ వర్గం ఉనికిపైనే దెబ్బకొట్టాడు. తెలుగుదేశం హయాంలో అమలైన పథకాలు రద్దయ్యాయి. ఒక్క ఆదరణ అమలైనా ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల బీసీలకు లబ్ధి చేకూరేది. బలహీన వర్గాలను ఉద్ధరించడమే జీవితాశయమని చెప్పుకునే జగన్ -తన హయాంలో బీసీలకు మొండిచేయి చూపించాడు. మోసపూరిత నవరత్న పథకాల ముసుగులో బీసీలకు విదిలింపులు తప్ప.. బడుగుల బాగుకు వైసీపీ ఒనగూర్చింది ఇసుమంతైనా లేదు. బటన్ నొక్కుడు వేదికలపై బీసీలను ఆకాశానికి ఎత్తడం తప్ప.. బీసీ కంట నీరు తుడిచిందీ లేదు. బీసీ వాడల్లో వెలుగు నింపిందీ లేదు.

జగన్ తన మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌తో పోల్చుకుంటారు. పవిత్ర గ్రంథంగా భావించే మేనిఫెస్టోలో -బీసీ అభ్యున్నతికి ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా ఏటా రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. అధికంగా నిధులు కేటాయించి -బీసీ కార్పొరేషన్ల ఆర్థిక పరిపుష్టిని ఆశచూపించారు. నామినేటెడ్, కాంట్రాక్టు పనుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. 2.14 కోట్ల బీసీ జనాభాలో కొన్ని వర్గాలను వినా.. 1.70 కోట్ల బీసీ జనాభాను వైసీపీ గాలికొదిలేసింది. మిక్కిలిగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం వినా.. బడుగు వర్గాలకు ఒనగూర్చిందేమీ లేదనడానికి వైసీపీ మేనిఫెస్టో -సాక్షి.

మత్స్యకారుల్ని రోడ్డున పడేయడం, స్థానిక సంస్థల్లో పదవుల కోత, 18 వేల కోట్ల బీసీ కార్పొరేషన్ నిధుల మళ్లింపు, బీసీ వర్గాలపై తప్పుడు కేసులు, బీసీల హత్యలు.. ఇవీ అధికార వైసీపీ వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన వరాలు. ఐదేళ్లలో అధికార అరాచకాన్ని అనుభవైకంగా చూసిన -బీసీలు సంఘటితమవుతున్నారు. నమ్మించి మోసం చేసిన ద్రోహికి బుద్ధి చెప్పటమే -కళ్లముందున్న కర్తవ్యం. మోసపోయిన బీసీల్లో కర్తవ్య స్ఫూర్తి నింపడానికి చంద్రబాబు ఇచ్చిన నినాదమే -జయహెూ బీసీ. బలహీనవర్గాలు బలమైన ఆశయంతో కదులుతున్నాయి.. బాబు కోసం.. బాగు కోసం..

# దిక్కులేని వైద్యం!

*ప్రతి వ్యక్తీ -ఆరోగ్యంగా ఉండాలి.*
*ప్రతి ఇల్లూ -కళకళలాడాలి.*
*అందరికీ ఆరోగ్యం.*
*కావాలి.. ఆరోగ్యకరమైన రాష్ట్రం.*

*ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేసే వైద్య రంగం జగన్మోహన్ రెడ్డి పాలనలో పూర్తిగా భ్రష్టుపట్టింది. పేదలకు వైద్యం దూరమైంది, భారమైంది. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ పాల్పడింది. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేవు. బోధనాస్పత్రుల్లో మెరుగైన వైద్యం లేదు. ప్రాథమిక , సామాజిక ఆరోగ్య కేంద్రాలు గాడితప్పి గ్రామీణ ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. అంబులెన్స్‌ల అధ్వాన నిర్వహణలో పేదలు బలైపోతున్నారు.*

వైద్యం మీద వైసీపీ చూపించిన శ్రద్ధకు నిలువెత్తు అబద్ధం ఈ స్లోగన్స్. సర్వారోగ్యం - కాన్సెప్ట్ మాటలకే పరిమిత మన దానికి ఒక్క పదంచాలు. క్షేత్రస్థాయిలో శూన్య మని చెప్పడానికి కోటి ఎగ్జాంపుల్స్ మాత్రం చూపించొచ్చు. ఏదేమైనా - ప్రజారోగ్యం కూడా జగన్ పొలిటికల్ మైలేజికే తప్ప, పాలనా చిత్తశుద్ధి కాదని నిస్సందేహంగా చెప్పొచ్చు.

రాష్ట్రంలో పేదోడికి మంచి వైద్యానికి దిక్కులేదు. ప్రభుత్వాస్పత్రులన్నీ నరక కూపాలు. సర్కారీ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కరవు. డాక్టర్లు, సిబ్బంది కొరతతో రోగులకు అవస్థలు. పేదలకు అందని ఆరోగ్యశ్రీ. నెట్‌వర్క్ ఆస్పత్రులకు పెండింగ్ బిల్లులు రూ.1200 కోట్లు. ఎన్నికల స్టంట్‌గా ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్. వెరసి.. రాష్ట్రంలో వైద్యం నీలుగుతుంది. మూలుగుతుంది. మరణశయ్యపై దిక్కులేనిదై పడివుంది. నాడు-నేడు కింద ఆస్పత్రుల నిర్వహణ కు వేల కోట్లు ఖర్చు చేశామని ఎన్నికల కబుర్లు చెబుతున్న సీఎం మాటలు క్షేత్ర స్థాయిలో కనిపించటంలేదు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఆస్పత్రులు మరీ దారుణం. ప్రభుత్వాసుత్రుల అభివృద్ధికి, గ్రామీణ వైద్యానికి 15వఆర్థిక సంఘం విడుదల చేసిన రూ.514కోట్ల నిధులు దారి మళ్లాయి. జగన్‌రెడ్డి ప్రచార పిచ్చితో కేంద్ర ప్రాయోజి త పథకాలపై కేంద్రం లోగో,ప్రధాని ఫోటో వేయక పోవడంతో వైద్య ఆరోగ్యశాఖకు 1500కోట్లు గండిపడింది. సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించడంలో దేశవ్యాప్తంగా ఏపీ 23వ స్థానానికి దిగజారడం ఆరోగ్య రంగంపై జగన్ చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోంది. చంద్రబాబు హయాంలో 2017-18లో నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్ ప్రకారం వైద్యరంగ అభివృద్ధిలో రాష్ట్రానికి 4వ స్థానం దక్కితే - జగన్ సర్కారు నిర్లక్ష్యం కారణంగా 10వ స్థానానికి పడిపోయింది. ఇదేనా ఏపీ వైద్య రంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలపడమంటే?గత తెలుగుదేశం హయాంలో పేదల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు చంద్రబాబు 33 పథకాలు అమలు చేస్తే -జగన్ వాటన్నిటికీ ఓర్వలేనితనంతో రద్దు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో పేదోడికి మెరుగైన వైద్యమన్నది కల్ల.

**కోమాలో.. ఆరోగ్యశ్రీ**

ఆరోగ్యశ్రీని జగన్ కోమాలోకి నెట్టేశాడు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.1200 కోట్లకు పైగా బకాయిలు పెట్టడంతో వైద్యంచేయలేమంటూ సీఎం సొంత జిల్లా కడప సహా రాష్ట్రంలోని నెట్‌వర్క ఆస్పత్రులు బోర్డులు పెడుతున్న వైనం.. పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. జగన్‌రెడ్డి ఆర్భాటంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్..కేవలం పబ్లిసిటీ స్టంటేనని తేలిపోయింది. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో డ్రామాలాడుతున్నారు. చంద్రబాబు సీఎంఆర్ఎఫ్‌కు రూ.1523 కోట్లు ఇవ్వగా జగన్‌రెడ్డి ఆ పథకాన్ని సుషుప్తావస్థలోకి నెట్టేశాడు.

ప్రభుత్వాసుపత్రులను నిధుల కటకట వెంటాడుతోంది. ఆస్పత్రుల్లో వివిధ సేవలు అందించే పలుసంస్థలకు చెల్లింపులు నిలిచిపోయాయి. వైద్య విధాన పరిషత్ కింద నడిచే ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం కార్మికులు సకాలంలో జీతాలివ్వడం లేదు. ఆస్పత్రుల్లో ఎక్స్‌రే, సిటీ స్కానింగ్ సేవలు అందించే సంస్థలకు కూడా చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. కరోనా సమయంలోనైతే బిల్లులు రాకపోవడంతో ఏఐఎంఆడీ ఏకంగా ఏపీకి రెడ్ నోటీస్ ఇచ్చింది. 108, 104 అక్కరకు రాని చుట్టాలయ్యాయి. సకాలం లో అంబులెన్స్ రాక సొంతవారి శవాలను భుజాలపై మోసుకెళ్లాల్సిన ఘటనలు కనిపి స్తున్నాయి. సిబ్బందికి రూ.50 కోట్లుకు పైగా వేతనాలు పెండింగ్‌లో పెట్టారు. చంద్రబాబు తెచ్చిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్లు పథకాలు రద్దుచేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి పెడతామని, మెరు గైన వైద్య సేవకు కట్టుబడి ఉంటామని చంద్రబాబు పదేపదే ప్రస్తావించటానికి కారణం.. దిక్కులేని వైద్యాన్ని చూసి చలించిపోయే.

- సూరపనేని భారతి

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

నీలివార్త

### కడప గడ్డపై ఓ కపట నాటకం
### తెరపైకి సౌభాగ్యమ్మ!
### సూత్రదారి చంద్రబాబు

- సాక్షి బ్యానర్ ఐటమ్

నిప్పులాంటి నిజం




## మాటకు మాట



**పేదలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న ఘనత జగన్‌దే.**

- మంత్రి పెద్దిరెడ్డి



**కామన్ మ్యాన్:**

ఔను. చంద్రబాబు చెప్పినట్టు జగనొక పేదోడు. డ్రాయర్ కూడా లేనోడు. ఇక అతని వందిమాగధులంతా -అడుక్కుతినే బ్యాచ్ మరి. నిజం చెప్పు పెద్దిరెడ్డీ.. వైసీపీలో పదవుల్లోవున్న పేదోళ్ల పేర్లు కపీమని పది చెప్పు. చెప్పలేవు కదూ! మాట పెగలట్లేదు కదూ! అందుకే పిచ్చి స్టేట్‌మెంట్లిచ్చావు. మీ లీడరు.. ఇప్పుడున్న సిట్టింగుల్ని ఎడాపెడా ఎందుకు మార్చేస్తున్నాడో లోకానికి తెలీదా? పైకి సర్వేల సాకు చూపిస్తున్నా.. ప్యాలెస్‌లో మీరు పెట్టే వేలంపాటకు తూగలేనోళ్లనే కదా. ఒక్కో టికెట్‌ని కోట్లు పెట్టి కొంటుంటే -కడుపేదలకు రాజకీయ ప్రాతినిధ్యమంటూ సొల్లెందుకు పెద్దిరెడ్డీ. వెళ్లు, వెళ్లీ.. కొట్టుకొచ్చిన ఎర్ర చందనం దుంగలకి చిత్రీపట్టుకో.

# బాసటగా ఉంటాం

## పార్టీ మీకు తోడుగా ఉంటుంది • కష్టమొస్తే అండగా నిలబడతాం

## కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

నెల్లూరు: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపంతో చనిపోయిన కార్య కర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఆయ న సతీమణి భువనేశ్వరి భరోసా ఇచ్చారు. నిజం గెల వాలి ఉమ్మడి నెల్లూరుజిల్లా పర్యటనలో భాగంగా ఆత్మ కూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మొదటగా ఆత్మకూరు నియోజ కవర్గం అల్లిపురం గ్రామంలో పార్టీ కార్యకర్త కముజుల ఆంజనేయరెడ్డి కుటుంబాన్ని కలిశారు. వారి యోగ క్షేమాలడిగి తెలుసుకున్నారు. అంజనేయరెడ్డి(60), గత ఏడాది సెప్టెంబర్ 30న గుండెపోటుతో మృతిచెందా రు. భువనేశ్వరిని చూసిన అంజనేయరెడ్డి భార్య జయ మ్మ, కుమారుడు రవి, ఇతర కుటుంబ సభ్యులు భావో ద్వేగానికి గురయ్యారు. వారిని భువనేశ్వరి ఓదార్చి ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు.

అనంతరం వెంకటగిరి నియోజకవర్గంలోని మండల కేంద్రం కలువాయి గ్రామంలో పార్టీ కార్యకర్త బొలిగర్ల చెన్నయ్య కుటుం బాన్ని పరామర్శించారు. చెన్నయ్య(66), గత ఏడాది సెప్టెంబర్ 11న గుండె పోటుతో మృతిచెందారు. చెన్నయ్య భార్య సుశీలమ్మ, కుమారుడు రవిచంద్ర, కుటుంబ సభ్యులను భువనేశ్వ రి ఓదార్చి, ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు.

అనంతరం వెంకటగిరి నియో జకవర్గం, రాపూరు మండలం,శానాయపాలెం గ్రామం లో పార్టీ కార్యకర్త సన్నిబోయిన కృష్ణయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. కృష్ణయ్య(54), గత ఏడా ది అక్టోబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. కృష్ణ య్య భార్య సుబ్బరత్తమ్మ, కుమారుడు శ్రీనివాసులు, కుమార్తెలు అన్నపూర్ణ, శ్రీలత, సులోచన, కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించి, ఓదార్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థిక సాయం చేశారు. పర్యటన పూర్తిచేసుకున్న భువనేశ్వరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుండి హైదరాబాద్‌కు తిరుగుపయనమ య్యారు.









## భువనమ్మకు వినూత్న రీతిలో సంఘీభావం...

వెంకటగిరి నియోజకవర్గం ప్రజలు భువనమ్మకు వినూత్న రీతిలో స్వాగతం పలికి, సంఘీభావం తెలిపారు. భువనమ్మ పర్యటనకు వెళ్లాల్సిన హైవే మార్గంపై రాపూరు మండలం, పెనుబర్తి గ్రామస్తులు ఆంధ్రప్రదేశ్ మ్యాప్ ను బంతిపూలతో అందంగా చిత్రీకరించారు.

బంతిపూల మధ్యలో నిజం గెలవాలి అని రాశారు. అటుగా వెళుతున్న భువనమ్మను ఆపి, ఆ చిత్రం వద్దకు తీసుకెళ్లి తమ ప్రేమను, అభిమానాన్ని చాటుకున్నారు. పెనుబర్తి గ్రామస్తులు, కార్యకర్తల అభిమానానికి భువనమ్మ ముగ్ధులయ్యారు. వినూత్న రీతిలో తనకు సంఘీభావం తెలిపిన పెనుబర్తి గ్రామస్తులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన గ్రామస్తులు, కార్యకర్తలతో భువనమ్మ ఆప్యాయంగా మాట్లాడి, వారితో ఫోటోలు దిగారు. భువనమ్మతో ఫోటోలు దిగడం పట్ల పెనుబర్తి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.















# మహా మేతగాడు!

- దెందులూరులో అబ్బయ్య దర్జా దందా
- విచ్చలవిడిగా సాగుతున్న అ.చౌ అవినీతి
- సాఫ్ట్‌వేర్ పనోడి రాజకీయ విలాసం..
- మాఫియా స్టార్టప్‌గా అబ్బయ్య అండ్ కో
- ఇదీ అదీ అని లేకుండా అన్నిట్లోనూ అక్రమాలు
- జగన్ అండే అబ్బయ్య దందా..
- కుర్ర ఎమ్మెల్యే ఆస్తి 700 కోట్ల పైమాటే..

సాఫ్ట్‌వేర్ ఫీల్డ్ నుంచి వచ్చిన అబ్బయ్య చౌదరి జలగన్న అండ చూసుకుని -దెందులూరుకు హార్డ్ రియాలిటీ చూపిస్తున్నాడు. మాఫియా స్టార్టప్‌ను ఏర్పాటు చేసి -అబ్బయ్య అండ్ కో వేళ్లానుకునేలా చేసుకున్నాడు. రాజకీయ ఉన్మాది.. ఆర్థిక అరాచక వాది.. భూకబ్జాదారు.. పర్యావరణ విఘాతకుడు.. కంకరాసురుడు.. మైనింగ్ రాకాసి.. -ఇలాంటి పదాలను తెలుగు నిఘంటువుల నుంచి ఏరి తెచ్చుకున్నా.. అ.చౌ ఘనతను పోల్చడానికి ఏ మాత్రం సరిపోవు.

అక్రమ మైనింగ్, చేపల చెరువులే అబ్బయ్య అండ్ కోకి ప్రధాన ఆదాయ వనరు. దెందులూరు భవిష్యత్‌ను ఫణంగా పెట్టి.. దందా సాగిస్తున్న దొంగాసురుడు. 'జనాలేమైతే మాకేంటి? మాకు కావాల్సింది ధనం' -ఇదీ అ.చౌ నినాదం.

అబ్బయ్య అండ్ కో తమ స్వార్థానికి భూగర్భ జలాలు కలుషితం చేయగలదు. పేద, మధ్య తరగతి కుటుంబాలను రోడ్డుకీడ్చగలదు. చెట్లు నరికేయగలదు. కాల్వల్ని కప్పెట్టేయగలదు. కరకట్టల్ని మింగేయగలదు. ఖాళీ భూముల్ని చుట్టేయగలదు. చట్టాన్ని బ్యాక్ పాకెట్లో పెట్టుకుని -పేకాట క్లబ్బులూ కొనసాగించగలదు.

మట్టి.. వాళ్ల ముక్క గ్రావెల్.. వాళ్ల చుక్క కంకర -వాళ్ల పక్క వీటితోనే అ.చౌకి ఆనందం, వినోదం. వీటిని నమ్ముకునే -అబ్బయ్య అండ్ కో.. చెలరేగిపోయింది. వీటిని అమ్ముకునే -అక్షరాలా 700 కోట్లు వెనకేసింది.

దోచుకోవడం, దాచుకోవడానికే టైం సరిపోక -నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేశాడు అబ్బయ్య చౌదరి. అ.చౌ ఆగడాలను నియోజకవర్గ ప్రజలు అరుగుల మీద కూర్చొని కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. అ.చౌ పనితనానికి మురిసిపోయి వైసీపీ నేతలు, కార్యకర్తలే.. 'నాయకుడిని మించిన మహా మేతగాడు' అంటూ పాంప్లెట్లు పంచుతున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఐదేళ్లల్లో -సాఫ్ట్‌వేర్ అ.చౌ హార్డ్‌వేర్ చౌ చౌగా మారితే.. అతని ఇలాకాలోని భూకబ్జాలు, దందాలు, ఆర్థిక అరాచకాలు దాసోహమై.. అబ్బయ్య అండ్ కో కీర్తిని నలుదిక్కులా కీర్తిస్తున్నాయి.

## రిజిస్ట్రార్ ఫీసులో ఎ.ట్యాక్స్

దెందులూరు రిజిస్ట్రార్ ఆఫీసులో సాధారణంగా ఏ రిజిస్ట్రేషన్ జరిగినా 2శాతం అదనపు వసూలు ఆనవాయితీ. ఇప్పుడు 3 శాతం ఎ.ట్యాక్స్ కలిపి చెల్లించాల్సి వస్తోంది. మొత్తంగా ప్రభుత్వ ఫీజులకు అదనంగా 5శాతాన్ని చెల్లించాలన్న మాట. నియోజకవర్గంలో ఏ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరిగినా ఫ్లాట్‌కు 5 లక్షల కప్పం కామన్, లేకపోతే కొర్రీలు వేసి సంబంధిత అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని అడ్డుకుంటారు.



## భూబకాసురుడు అబ్బయ్య

దెందులూరు నియోజకవర్గంలో ఖాళీ జాగా కనిపించిందంటే సాయంత్రంకల్లా అబ్బయ్య అనుచరులు వాలిపోతారు. ఐదేళ్లల్లో 300 ఎకరాలకు పైగా భూములను అన్యాక్రాంతం చేశారు. పెదవేగి మండలం పిన్నకడెంలో బుడగ జంగాలను బెదిరించి 10 ఎకరాల భూమిని లాక్కున్నారు. రామునిపాలెం, పెదపాడులో 50 ఎకరాలు అసైన్డ్ భూముల్నీ గుంజుకున్నారు.

## ఇతర రాష్ట్రాల్లో ఆస్తులు

ఒకప్పుడు హైదరాబాద్‌వస్తే అద్దె చెల్లించడానికి కూడా డబ్బులుండక,తెలిసిన స్నేహితులు, బంధువుల ఇళ్లల్లో తలదాచుకున్నాడు అబ్బయ్యచౌదరి. నేడు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వందల కోట్లతో పరిశ్రమలు పెట్టే స్థాయికి ఎదిగారు. బెంగుళూరునూ పెద్దఎత్తున భూములు, విల్లాలు కొన్నాడు.

## తవ్వుకో.. దోచుకో...

గ్రావెల్ తవ్వకాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి లీజు అనుమతులు లేకుండా ఖాళీ జాగా కనిపిస్తే చాలు తవ్వుకుని అమ్మేస్తున్నారు. గోరంత అనుమతులు తీసుకొని కొండంత తవ్వకాలు చేస్తున్నారు. తవ్వకాల లీజు గడువు ముగిసినా మైనింగ్, అక్రమ రవాణా ఆగడం లేదు. వైసీపీ అండా దండతో అబ్బయ్య చౌదరి దందా సాగిస్తూ.. వచ్చిన సొమ్ముతో హైదరాబాద్‌లో ఇటీవల 70 కోట్లతో పెద్ద కంపెనీయే పెట్టాడు. ప్రతిపక్షాల ఆందోళనతో అధికారులు అక్రమ రవాణాను అడ్డుకుంటే, అధికార బలంతో అధికారులపైనే కక్షసాధింపులకు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి దిగుతున్నాడు. దందా గురించి అధికారులకు సమాచారం ఇచ్చిన వారిని టార్గెట్ చేస్తాడు. మట్టి ధరలు సామాన్యుడు కొనలేని స్థాయికి చేరాయి అ.చౌ. ఇలాకాలో. అక్రమంగా తరలిస్తున్న వాహనాలను ఆయా గ్రామాల ప్రజలు అడ్డుకుని ఆందోళనకు దిగినా పరిస్థితిలో మార్పు రాలేదు.

## పేట్రేగుతున్న ఆగడాలు

అబ్బయ్యచౌదరి దౌర్జన్యాలు, ఆగడాలు, అరాచకాలకు అడ్డులేకుండా పోతోంది. ప్రతిపక్ష నాయకుల మీదే కాదు ఎవరు ప్రజా సమస్యలపై స్పందించినా అక్రమ కేసులతో వేధింపులకు గురి చేస్తుంది అబ్బయ్య అండ్ కో. వీళ్ల ఆగడాలతో గ్రామీణులు బారెత్తిపోతున్నారు. రోడ్డు నిర్మాణం పేరుతో పంట పొలాలను ధ్వంసం చేస్తూ దౌర్జన్యంతో రైతుల కడుపు కొడుతున్నారు.

## పోలవరం కుడి కాల్వను తవ్వేస్తూ..

పోలవరం కుడికాలువను అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో యథేచ్ఛగా తవ్వకొని మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రయితే చీకటి వ్యాపారం మొదలౌతుంది. పెదవేగి మండలంలో పోలవరం కుడికాల్వనుంచి ప్రతి రోజూ రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకూ అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ నుంచి గుడివాడ, నూజివీడు, ఏలూరు పరిసర ప్రాంతాలకు రోజుకి 300 వందలకు పైగా లారీల్లో మట్టిని తరలిస్తున్నారు

ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఆయన అనుచరులు భారీ ఎక్స్‌కవేటర్లు, వందలాది టిప్పర్ల ద్వారా మట్టి, గ్రావెల్‌ను తవ్వేస్తుండటంతో.. పచ్చని పొలాలు సైతం నాశనమయ్యాయి. పెదపాడు మండలం ఏపూరులోని 127 సర్వే నెంబరులోగల 136.44 ఎకరాలు, కలపర్రులోని సర్వే నెంబర్లు 11,66/1, పెదవేగి మండలంలోని కవ్వగుంటలోని 43, రామన్నపాలెంలోని 282, 306, 14, జగన్నాథపురంలోని 289 సర్వే నెంబర్లలోని భూమిలో, అలాగే దెందులూరు మండలంలోని సీతంపేటలోగల 212, గోపన్నపాలెంలోని 252, 65/11, శ్రీరామవరంలోని 166, చల్లపల్లి గ్రామంలోని 155/3, 156 సర్వే నెంబర్లలో వందలాది ఎకరాల్లోని భూమిని అక్రమంగా తవ్వేశారు. ఇక అబ్బయ్య ఇలాకాలో కొత్తగా లేఅవుట్ వేస్తే ఒక్కో ఎకరాకు రూ.10-15 లక్షలు కప్పం కట్టాలి.

400 నుంచి 500 మీటర్లమేర అనుమతులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని తవ్వేస్తున్నారు.లక్ష్మీపురం, కవ్వగుంట, వంగూరు, జగన్నాథపురం, కొప్పాక, పెదగడిమి గ్రామాల పరిధుల్లో ఉన్న పోలవరం మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. పెదవేగి, గార్లమడుగు, రాయన్నపాలెం, బాపిరాజుగూడెం, జానంపేట గ్రామాల్లోని పలు చెరువుల్లో మట్టిని అనధికారికంగా తవ్వేస్తున్నారు. పెదపాడు మండలం ఏపూరు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 127లోని సుమారు 136 ఎకరాల విస్తీర్ణంలో వున్న చెరువులో, అప్పనవీడు పంచాయతీ పరిధిలో వున్న గంగానమ్మ చెరువు, జ్యోతినగర్‌ను ఆనుకుని వున్న చెరువులో, కలపర్రులో జాతీయరహదారిని ఆనుకుని వున్న సర్వే నెంబరు 11లో 138 ఎకరాల విస్తీర్ణంలో వున్న ప్రభుత్వ పోరంబోకు చెరువుల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరిపి లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలించారు.

## ఇళ్ల పట్టాల్లో అవినీతి

రామునిపాలెం, దెందలూరు, కొప్పాక, పెదపాడు తదితర ప్రాంతాల్లో ఇళ్ల పట్టాల కోసం సేకరించిన 60 ఎకరాల భూమిలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డాడు. వ్యవసాయ భూముల్లో ఎడాపెడా చేపల చెరువుల తవ్వేస్తూ అబ్బయ్య చౌదరి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఐదేళ్లలో వెయ్యికి పైగా చేపల చెరువులకు అనుమతులు ఇచ్చారు. పంట కాలువల నుంచి అక్రమంగా చేపల చెరువులకు నీరు మళ్లిస్తున్నారు. చేపలకు ఆహారంగా మాంసం వ్యర్థాలను వేయటాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది నెలకు రూ.40 లక్షలు తీసుకుంటూ అబ్బయ్య చౌదరి అనుమతులిచ్చారు. చేపలు పట్టిన తరువాత వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా నేరుగా గెడ్డలు, వాగుల్లోకి విడిచిపెడుతూ పంట పొలాల నాశనానికి అబ్బయ్య చౌదరి కారణమయ్యాడు.

## బినామీలమయం

ఏ దందాలోనైనా -అబ్బయ్య ఆనవాలు కూడా కనిపించదు. ఎందుకంటే -మండలానికో బ్రోకర్ సైనికుడు పని చక్కబెడుతుంటాడు. నియోజకవర్గాన్ని మండలాలవారీగా విభజించి.. అనుచరులకు అప్పగించేశాడు అబ్బయ్య. వీళ్లలో వీర సైనికులు ఆర్గురు. ఎవరెవరు ఏయే దందా సాగించాలో అనధికార రాజ్యాంగాన్నే రాసుకున్నారు. ఒకరి పనిలో మరొకలు వేలు పెట్టకపోవడం అవినీతిలో వీళ్ల వీరభక్తికి నిదర్శనం.

1. **మేడికొండ కృష్ణ, పెదవేగి మండల ఉప ఎంపీపీ భర్త:** ఖాళీ భూముల్ని గుర్తించి దొంగ పత్రాలు సృష్టించడం, భూకబ్జాలు చేయడం. దందాను మొదలెట్టే ప్రధాన అనుచరుడు. చివరకు అబ్బయ్యచౌదరిని కలవాలన్నా.. ఇతగాడు ధర నిర్ణయించిన తరువాతే. వసూలు చేసేది ఇతగాడే.
2. **కామిరెడ్డి నాని:** దెందులూరు మండల వైసీపీ అధ్యక్షుడు. ఎంటర్‌టైన్‌మెంట్ దందా ఇతని డ్యూటీ. నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు నిర్వహణ, సాయంత్రానికి కలెక్షన్లు తీసుకెళ్లి అబ్బయ్యకు అప్పగింత.
3. **కూచిపూడి భాస్కర్‌రావు, జానంపేట బాబు:** వీళ్లది చేపల చెరువుల దందా. కొల్లేరు కాంటూర్లు మింగేస్తూ సాగిపోతున్న చేపల చెరువులకు అనుమతులివ్వడం వీళ్ల డ్యూటీ. సాగు భూముల్ని సైతం చేపల చెరువులుగా మార్చుకోడానికి.. చట్టాన్ని పక్కనపెట్టి అనుమతులిస్తుంటారు. ఎకరాకు హీనపక్షం 5 నుంచి 10 లక్షలు వసూలు.
4. **అక్కినేని రాజశేఖర్, జెడ్పీ ఛైర్మన్ భర్త:** చేపల చెరువులు, పేకాట క్లబ్బుల పర్యవేక్షణ. పైసా వసూల్ ప్రధాన డ్యూటీ. పోలీసుల దగ్గర, కాంట్రాక్టరు దగ్గర డబ్బులు వసూలు చేసే అబ్బయ్య పెద్ద పాలేరు.
5. **వైసీపీ నేత గుమ్మడి శ్రీనివాసరావు:** దెందులూరు మండలంలోని మేదినరావుపాలెం, చల్ల చింతల పూడి, రామారావుగూడెం,పెరుగుగూడెం గ్రామాల పరిధిలో మట్టి తవ్వకాలు చూసే బాధ్యత.
6. **శ్రీనివాస్ ప్రసాద్:** తెలంగాణలో అబ్బయ్య చౌదరి ఆస్తులు, పరిశ్రమల పర్యవేక్షణ ఇతగాడి పని. నియోజకవర్గంలో సెటిల్‌మెంట్లు, భూదందాలు, బెదిరింపులకు పాల్పడుతూ వచ్చిన డబ్బులన్నీ పెట్టుబడులుగా మారుస్తుంటాడు. బ్లాక్ మనీ మొత్తం కంపెనీలలో పెట్టడం, మనీలాండరింగ్ లావాదేవీలు ఇతని ప్రధాన విధి.

## నెలవారీ అబ్బయ్య రోడ్డు ట్యాక్స్

ఏలూరు నుండి కైకలూరు రహదారి కాంట్రాక్టర్ నుంచి రూ.75 లక్షలు

ఏలూరు పెదపాడు రహదారి కాంట్రాక్టర్ నుంచి రూ.60 లక్షలు.

కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టర్ నుంచి రూ.50 లక్షలు.




## రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

దెందులూరులో యథేచ్ఛగా సాగుతున్న రేషన్ మాఫియాకు అబ్బయ్యచౌదరి తండ్రి అండదండలున్నాయి. ఇందుకుగాను నెలకు 15 లక్షల రూపాయిలు ముడుపులు అందుతున్నాయి. నియోజకవర్గంలో రేషన్ బియ్యం మాఫియా విచ్చలవిడిగా చౌకబియ్యాన్ని పెద్దఎత్తున మార్కెట్‌కు తరలిస్తున్నా అధికారులు, పోలీసులు నోరెత్తడానికి లేదు.

చైతన్యరథం

# నమ్మించి మోసం చేయడంలో జగన్ దిట్ట

- టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి
- మీసేవ నిర్వాహకులు, ఆశావర్కర్లకు అచ్చెన్నాయుడు హామీ
- టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు



టెక్కలి (చైతన్యరథం): నమ్మించి మోసం చేయడం, మాట తప్పడం, మడమ తిప్పడం జగన్‌రెడ్డి నైజమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్.. రాష్ట్రంలోని అన్ని రంగాలను సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు గుర్తించారని, తాము అధికారంలోకి వచ్చినవెంటనే ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని అచ్చెన్నాయుడు హామీఇచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి టీడీపీ కార్యాలయంలో పలువురు మీసేవ నిర్వాహకులు, ఆశావర్కర్లు కలిసి తమ ప్రయోజనాలు కాపాడాలని అచ్చెన్నాయుడుకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. ప్రతినిత్యం సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ప్రజలకు సేవలందిస్తున్న మీ సేవ నిర్వాహకులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అవేదన వ్యక్తంచేశారు.

దీంతో మా బతుకు లు రోడ్డున పడ్డాయి.. తమను ఆదుకోవాలని పలువురు మీసేవ నిర్వహాకుల సంఘం నేతలు అచ్చెన్నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. తమని ఆదుకుని తమ జీవితాలలో వెలుగు నింపేలా టీడీపీ ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. మరోపక్క తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జగన్‌రెడ్డి నమ్మించిమోసం చేశారని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఆశావర్క ర్లను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం పలువురు ఆశా వర్కర్లు అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు.

### అచ్చెన్న సమక్షంలో పార్టీలోకి పులువురు చేరిక

సొంబొమ్మాళి మండలం సర్నాపురం పంచాయతీ ఆనందపురం గ్రామానికిచెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు శుక్రవారం టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి అచ్చెన్నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి టీడీపీని గెలిపించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌ది విపరీత మనస్తత్వం

- అక్రమాస్తులపై ఎందరు ప్రశ్నించినా నోరు మెదపడు
- లోటస్‌పాండ్ భవంతి జగన్‌దేనా, అయితే ఎలా వచ్చింది
- జగన్ వదిలిన బాణం ఇప్పుడేమైంది
- ఈడీ అధికారులకు జగన్ అవినీతి కనిపించదా
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల విమర్శలు

అమరావతి: సీఎం జగన్‌ది విపరీత, విచిత్రమైన మనస్తత్వమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ..జగన్‌మోహన్‌రెడ్డి రూ.43వేల కోట్లు దోచుకున్నారని సీబీఐ 11ఛార్జిషీట్లు వేసిందన్నారు. వైఎస్ ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి రూ.43వేల కోట్లు కొట్టేసినట్లు సీబీఐ చెప్పకనే చెప్పిందన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) 5 కేసులు నమోదు చేసి ఛార్జిషీట్లు వేసిందన్నారు. రూ.2వేల కోట్ల పైచిలుకు ఆస్తులు జప్తు చేసిందన్నారు. జగన్‌రెడ్డి అక్రమ మార్గాల్లో వేల కోట్ల రూపాయలు సంపాదించారని ప్రతిపక్షాలు, పత్రికలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు ఎందరూ ఆరోపిస్తున్నా జగన్ ఏనాడూ నోరువిప్పి సమాధానం చెప్పలేదు. ఆయన గాని,ఆయన అనుయాయులుగానీ సమాధానం చెప్పరు. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి. జగన్‌పై ఛార్జిషీట్లు వేసి 11 సంవత్సరాలైంది. ఆయనపై ఉన్న కేసుల విచారణ ఎందుకో ఆగిపోయింది.ఎందుకు ఆగిపోయిందనే విషయమై ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. న్యాయస్థానాల పరిధిలో ఉంది కనుక ఆ విషయాల్లోకి వెళ్లదలచుకోలేదు. ఆ విషయాలు సుప్రీం కోర్టు తేలుస్తుంది. 8ఎకరాల పొలం బిట్లు బిట్లుగా 10, 15సెంట్లుచేసి కబ్జా చేశాడని ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ముఖ్యమంత్రి పదవిలో ఉండగానే ఈడీ అధికారులు అరెస్టు చేశారు. సెంట్రల్ జైలుకు పంపారు. ఈ విషయంలో ఈడీని అభినందిస్తున్నాను. నేరం చేసినవాడు ఎంతటివారైనా చట్టం వదలదని దీని ద్వారా అవగతమైంది. ఇందులో భాగంగానే ఏపీ సీఎం జగన్ వైపు కూడా ఈడీ ఒక సారి చూడాలి. జగన్మోహన్‌రెడ్డి విదేశాల్లో కూడా మనీ ల్యాదరింగ్ చేశారనే అరోపణలపై వివరాల కోసం వర్జీనియా, మారిషస్, కౌలాలంపూర్ లాంటి 6దేశాలకు ఈడీ అధికారులు లెటర్స్ ఆఫ్ రోగేటరీ పంపారు. ఈ 6 దేశాల్లో మనీ ల్యాండరింగ్ జరిగినట్లు స్పష్టంగా తేలింది. ఈ విషయంలో ఈడీ అధికారులు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలి. సోరెన్ అవినీతి కనిపించిన ఈడీ అధికారులకు జగన్ అవినీతి ఎందుకు కనబడటం లేదు. ఈడీ చూపు పడనంత సురక్షిత స్థానంలో జగన్ ఉన్నారా? దీనికి ఈడీ సమాధానం చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు.

### 2.12 కోట్లు ఐదేళ్లలో 77 కోట్లు ఎలా అయ్యాయి?

2004లో జగన్ తండ్రి వైఎస్సార్ ముఖ్యమంత్రి కాకముందు ఆయన ఆస్తులు 2.12 కోట్లు కాదా అని వర్లరామయ్య ప్రశ్నించారు. 2009 ఎన్నికల అఫిడవిట్‌లో ఈ ఆస్తి రూ.77 కోట్ల 40 లక్షలకు ఎలా ఎగబాకింది. నాలుగు సంవత్సరాల్లో ఇంత పెరుగుదల సాధ్యమా? ఈ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పరు. తప్పు చేయకపోతే ఎవరైనా సరే ఆరోపణలను ఖండిస్తారు. కానీ జగన్ అలా కాదు. నేను తప్పు



చేయలేదు అనే మాట ఆయన నోటి నుంచి రాదు. వ్యాపారం చేశాననో, కంపెనీలు నడిపాననో చెప్పాలిగదా! ఆస్తులొచ్చాయట.. ఎలా వచ్చాయో చెప్పరట.. ఇది పద్ధతేనా అని వర్ల తప్పుబట్టారు.

### జగన్ మౌనం శిక్షార్హం కాదా?

జగన్ మౌనం అర్థాంగీకారమా? ఈ మౌనం శిక్షార్హం కాదా? అవినీతి చేసి సంపాదించిన డబ్బు అని ఆరోపిస్తుంటే, ఖండించకుండా మౌనంగా ఉంటే అది అంగీకరించినట్లు కాదా? ఇటువంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా? అతి కొద్ది కాలంలోనే జగన్ దేశంలోనే అత్యంత ధనవంతుడిగా ఎలా రూపాంతరం చెందారో చెప్పాలని వర్ల ప్రశ్నించారు.

### లోటస్‌పాండ్ భవంతి ఎలా వచ్చింది

29 ఎకరాల్లో అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధాన్ని తలదన్నే భవంతిని బెంగళూరులో ఎలా నిర్మించగలిగారు? హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్ రాజప్రాసాదం జగన్‌దేనా.. అయితే ఎలా వచ్చింది. జగన్‌ది కాకపోతే ఎవరిది. జగనన్న విడిచిన బాణం అని చెప్పుకున్న షర్మిల నేడు ఏమైంది? ఎందుకు ఎదురుతిరిగిందో చెప్పగలరా? బాబాయి హత్య కేసులో సీబీఐ విచారణ అడిగిన మీరు, తర్వాత హైకోర్టు నుండి దానిని ఎందుకు వెనక్కి తీసుకున్నారు? కోడికత్తి కేసులో జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబితే నిజానిజాలు బయటపడతాయి. కోడికత్తి శ్రీనును మీ కుట్రలో పావుగా వాడుకొని 5 ఏళ్లుగా రిమాండ్ ఖైదీగా ఎందుకుంచారో చెప్పగలరా అని వర్ల నిలదీశారు.

### జగన్ క్విడ్ ప్రోకోకు పాల్పడలేదా?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పెద్ద పారిశ్రామికవేత్తలకి ప్రభుత్వ పరంగా రాయితీలిచ్చారు. ఎకరం 50 లక్షలు చేసేదాన్ని ఎకరం 50 వేలకు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. ఇలా వాన్‌పిక్ కు 28 వేల ఎకరాలు ఇచ్చినట్లు రికార్డుల్లో ఉన్నాయి. ఈ 28 వేల ఎకరాలు పొందిన సంస్థలు, జగన్మోహన్ రెడ్డికి చెందిన జగతి పబ్లికేషన్స్, సాక్షి పేపర్ లో కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడం వాస్తవం కాదా? ప్రపంచ వ్యాప్తంగా పత్రికా రంగం లాభసాటి వ్యాపారం కాదు, జగన్ ముఖ్యమంత్రి కాబట్టి ఆయనకు లాభసాటి అయింది. ఇంతకంటే రుజువులు ఏం కావాలని వర్ల నిలదీశారు.

### జగన్ రాజకీయాల్లో ఉండడానికి అనర్హుడు

రాజకీయాల్లో ఉండడానికి జగన్ అనర్హుడు. కేసుల విచారణకు జగన్ కోర్టుకు హాజరు కావాలి. ఎప్పటికైనా జగన్ కేసులపై కోర్టుల్లో తీర్పు వస్తుంది. జగన్ పై ఈడీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా జగన్ విపరీతమైన, విచిత్రమైన మనస్తత్వాన్ని వదలి తాము అడిగే ప్రశ్నలకన్నింటికి సమాధానాలు చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# తిరుమలలో మంత్రి రోజాకు చేదు అనుభవం



## జై అమరావతి నినాదాలతో చుట్టుముట్టిన శ్రీవారి సేవకులు

తిరుమల: తిరుమలలో మంత్రి రోజాకు చేదు అనుభవం ఎదురైంది. మంత్రి రోజా ప్రతి నెలలోనూ ఒకసారి శ్రీవారి సేవలో పాల్గొంటూ ఉంటారు. ఎప్పటిలాగే స్వామివారిని దర్శించుకోడానికి శుక్రవారం మంత్రి తిరుమలకు రాగా అనుకోని సంఘటన జరిగింది. శ్రీవారి ఆలయం దగ్గర మంత్రి రోజాకు చేదు అనుభవం ఎదురైంది. స్వామి వారి దర్శనం చేసుకొని మంత్రి ఆలయం వెలుపలకు వచ్చిన తర్వాత 'జై అమరావతి' అంటూ నినాదాలు చేస్తూ శ్రీవారి సేవకులు ఆమెను చుట్టుముట్టారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అన్నారు. అమరావతికి మద్దతు ఇవ్వాలని.. జై అమరావతి అని నినదించాలంటూ రోజాను శ్రీవారి సేవకులు కోరారు. ఈ ఘటనతో అవాక్కైన మంత్రి రోజా.. 'శ్రీవారి సేవకు వచ్చి ఇదేంటి' అని ప్రశ్నించారు.. దేవుడి సన్నిధిలో ఇలాంటివి సరికాదంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# జగన్ జమానాలో పేదలకు అందని ద్రాక్షగా వైద్యం

- పేదల ఆరోగ్యం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన 33 పథకాల్ని జగన్ రద్దు చేశారు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులు, వైద్యసిబ్బంది కొరత
- సిరంజీలు, సూదులు, పరుపులు కూడా లేని దుస్థితి
- సలహాదారులకు వందలకోట్లు వెచ్చిస్తూ, పేదల ఆరోగ్యం కోసం నిధులు ఇవ్వరా
- జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధిచెప్పే సమయం దగ్గరపడింది
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సూర్య ధ్వజం

అమరావతి: [illegible]



[illegible]

**నరకకూపాలుగా ప్రభుత్వాసుపత్రులు**

[illegible]

**బుద్ధి చెప్పడం ఖాయం**

[illegible]

## జగన్ సర్కార్ నిర్లక్ష్యానికి జనం బలి

[illegible]

### దొంగ ఓట్లపై పోరాడినందుకే
## ఏలూరిపై తప్పుడు కేసులు

- మారణాయుధాలతో పట్టుబడ్డవారిపై చర్యలు శూన్యం
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు విమర్శ

అమరావతి: [illegible]

## జగన్ సభ కోసం ఇంటర్ పరీక్ష వాయిదా వేస్తారా?

- వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం
- మండిపడ్డ టీడీపీ నేత జవహర్

అమరావతి: [illegible]

**వైసీపీ కార్యాలయాలుగా విద్యాలయాలు**

[illegible]



[illegible]

## వైసీపీ 6వ జాబితా విడుదల.. మైలవరంలో వసంత అవుట్

అమరావతి: వైసీపీ ఇంఛార్జులకు సంబంధించి 6వ జాబితాను పార్టీ అధిష్టానం విడుదల చేసింది. పలు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ హై కమాండ్ మార్పులు, చేర్పులు చేసింది. శుక్రవారం విడుదల చేసిన 6వ జాబితాలో 10 మార్పులు జరిగాయి. ఈ జాబితాలో 4 పార్లమెంట్, 6 అసెంబ్లీ స్థానాల ఇన్‌ఛార్జ్‌లు ఉన్నారు. ఇన్‌ఛార్జ్‌ల మార్పులకు సంబంధించి వైసీపీ హై కమాండ్ ఇప్పటి వరకు 6 జాబితాలను విడుదల చేసింది. మొత్తంగా 6వ లిస్ట్‌తో కలిపి 82 స్థానాలకు సంబంధించి ఇన్‌ఛార్జ్‌లను మార్చేసింది. కాగా.. ఈ జాబితాను ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డితో కలిసి మంత్రి మేరుగ నాగార్జున విడుదల చేశారు. ఎంతో ఉత్కంఠ రేకెత్తించిన నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి కూడా ఈ జాబితాలో ఇన్చార్జిని ప్రకటించారు.

నెల్లూరు సిటీ నుంచి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట ఎంపీ స్థానానికి బదిలీ చేయగా, ఆయన స్థానంలో నెల్లూరు సిటీ ఇన్చార్జిగా డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ ను నియమించారు. ఇక, గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలను పరస్పరం అటూ ఇటూ మార్చారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం ఇన్చార్జిగా... మార్కాపురం ఎమ్మెల్యే కె.నాగార్జునరెడ్డిని గిద్దలూరు ఇన్చార్జిగా ప్రకటించారు. అందరు అనుకున్నట్లుగానే ఎన్టీఆర్ జిల్లా మైలవరం స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు మొండిచేయి చూపారు. మైలవరం ఇన్చార్జిగా సర్నాల తిరుపతిరావు యాదవ్ ను నియమించారు. తిరుపతిరావు జడ్పీటీసీ అని తెలిసిందే.

**పార్లమెంట్ ఇన్‌ఛార్జ్‌లు..**

రాజమండ్రి: గూడూరి శ్రీనివాస్
నర్సాపురం: అడ్వకేట్ గూడూరి ఉమాబాల
గుంటూరు: ఉమ్మారెడ్డి వెంకటరమణ
చిత్తూరు: ఎన్.రెడ్డప్ప

**అసెంబ్లీ ఇన్‌ఛార్జ్‌లు..**

మైలవరం: తిరుపతిరావు యాదవ్
మార్కాపురం: అన్నా రాంబాబు
గిద్దలూరు: కె.నాగార్జునరెడ్డి
జీడీ నెల్లూరు: నారాయణస్వామి
నెల్లూరు సిటీ: ఎండీ ఖలీల్(డిప్యూటీ మేయర్)
ఎమ్మిగనూరు: బుట్టా రేణుక

చైతన్యరథం

# ఎన్నికల వేళ డీఎస్సీ పేరుతో జగన్ కపట నాటకం

**50,896 పోస్టులు ఖాళీగా ఉంటే 6,100 పోస్టులకు అనుమతి ఇవ్వడం దుర్మార్గం - రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతల ఆందోళనలు**






అమరావతి (చైతన్యరథం): డీఎస్సీ పేరుతో వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేస్తోందని, ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇన్నాళ్లు కాలాయపన చేసి... తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి సీఎం జగన్‌కు నిరుద్యోగులు గుర్తొచ్చారని తెలుగుయువత నేతలు మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50,896 ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేస్తూ పలుచోట్ల ఆందోళనలు వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ ఇస్తానని మువతను జగన్ రెడ్డి ఊరించి చివరకు 6,100 పోస్టులు ప్రకటించడం నిరుద్యోగులను మోసగించడం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం 2014-19 మధ్య రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 18వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని, కానీ జగన్ మాత్రం ఎన్నికల ముందు ఉత్తుత్తి డీఎస్సీలతో యువతను, నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

### పలుచోట్ల తెలుగుయువత నేతల ఆందోళనలు

మెగా డీఎస్సీ పేరుతో దగా చేసిన జగన్ సర్కారు తీరుకు నిరసనగా శుక్రవారం హిందూపురం పార్లమెంట్ పరిధిలో తెలుగుయువత నేతలు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే జగన్‌రెడ్డి హడావిడిగా డీఎస్సీ ప్రకటన చేపట్టారని నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో తెలుగుయువత నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. నాడు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఊరూరా తిరుగుతూ మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన జగన్... గడిచిన ఐదేళ్లుగా తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రపోయి ఎన్నికల ముందు 6,100 పోస్టులకు అనుమతి ఇవ్వడం రాజకీయలబ్ధికాక మరేంటని కర్నూలులో తెలుగుయువత నేతలు ఆందోళనకు దిగారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతూ... అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగుల్ని మోసం చేసిన జగన్ రెడ్డిని ఓడించేందుకు యువత సిద్ధంగా ఉన్నారని కాకినాడ జిల్లా తాళ్ళరేవు బైపాస్ వద్ద తెలుగుయువత నేతలు ఆందోళన చేపట్టారు. జగన్ దిగిపోవాలి... బాబు రావాలి... జాబ్ రావాలి అంటే బాబు రావాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓటమే నిరుద్యోగుల లక్ష్యం కావాలని నమ్మించి మోసం చేసిన జగన్ ను ఇంటింకి పంపించేందుకు యువత ముందుకు రావాలని ఒంగోలులో తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా గజపతినగరంలో ప్రభుత్వ డీఎస్సీ ప్రకటనపై తెలుగుయువత నేతలు మండిపడ్డారు. నిరుద్యోగుల పట్ల ఏమాత్రం జగన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని ఎన్నికలకు నెలరోజుల ముందు అరకొరగా డీఎస్సీ ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. జగన్ ఇచ్చింది మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ అంటూ గుంటూరులో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుటు తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేశారు. కోళ్లను వేలాడదీసి ఖాళీ కంచంలో అన్నం తింటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సత్తెనపల్లిలో తెలుగుయువత నేతలు కూరగాయలు అమ్ముతూ నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి మేలుకో... భవిష్యత్తు కాపాడుకో అంటూ కొత్తపేట నియోజకవర్గంలో టీఎన్ఎస్ఎఫ్ నేతలు ఆందోళన చేపట్టారు. జగన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50,896 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని విజయవాడలో తెలుగుయువత రోడ్డుపై బైఠాయించి డిమాండ్ చేశారు. ఐదేళ్లుగా నిరుద్యోగుల్ని మోసం చేస్తూ ఎన్నికల వేళ లబ్ధి పొందేందుకే జగన్ రెడ్డి డీఎస్సీ ప్రకటన చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయం అని తెలిపోవడంతో డీఎస్సీ పేరుతో యువతను మరోసారి మభ్య పెట్టేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జాబు రావాలంటే బాబు రావాలని తెలుగుయువత నేతలు నినదించారు.









## ఎన్నికలకు కాదు.. దిగిపోవడానికి సిద్ధంగా ఉండాలి

- **దోచుకున్న సొమ్ముతో సిద్ధం పేరుతో ప్రచార సభలా?**
- **వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధం**
- **టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ డి నజీర్**

విశాఖ (చైతన్యరథం): ఎన్నికలకు సిద్ధమంటున్న సీఎం జగన్... మరో 60 రోజుల్లో దిగిపోవడానికి సిద్ధంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.డి నజీర్ వ్యాఖ్యానించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని నట్టేట ముంచేశారని మండిపడ్డారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి వైసీపీ ఎంపీలు సాధించింది శూన్యమని, రైల్వే జోన్ భూముల కేటాయింపులో ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటితో కేంద్ర రైల్వేశాఖ మంత్రి ప్రకటనతో బట్టబయలైందన్నారు. జోన్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం కోరిన 53 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లుగా కేటాయించలేకపోవడం జగన్ ప్రభుత్వ చేతగానీతనం కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లపాటు దోచుకున్న సొమ్ముతో 'సిద్ధం' అంటూ జగన్‌రెడ్డి ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలయ్యాక వైసీపీ జెండా పీకేయటం ఖాయం. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీ ప్రజలకు అవసరమా? యుద్ధం ప్రారంభమైంది, దీనికి మేం సిద్ధం మీరు సిద్ధమా? వచ్చే కురుక్షేత్ర ధర్మ



యుద్ధంలో గెలుపు టీడీపీ, జనసేనదేనని నజీర్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ చిన్న రెహమాన్, జఫరుల్లా,షేక్ రెహంతుల్లా, మహమ్మాఫ్ గౌస్, పొడుగు కుమార్, పోలరాజు, గరికిన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు మున్సిపాల్టీలో అవినీతి రాజ్యం

- నిధులు స్వాహా చేస్తున్న అధికారులు, సిబ్బంది
- చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్
- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



చిత్తూరు (చైతన్యరథం): చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిపోయింది. మున్సిపాలిటీలో నిధులను స్వాహా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోని ప్రజాధనాన్ని కాపాడాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ కు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ... చిత్తూరు మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలకు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, మున్సిపల్ నిధులను కొంతమంది అధికారులు, సిబ్బంది వాటాలు వేసుకుని మరీ దోచుకుంటున్నారని మండిపడ్డారు. కార్పొరేషన్ పరిధిలో వినియోగించే వాహనాలకు డీజిల్, పెట్రోల్ సరఫరా చేయకుండానే వినియోగించినట్లుగా, వాహనాల మరమ్మత్తుల పేరుతో దొంగ బిల్లులు సృష్టించి కార్పొరేషన్ నిధులు స్వాహా చేస్తున్నారని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఈ ఇంధన కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ విభాగంలో అవినీతికి అడ్డు అదుపులేకుండాపోతుందని, కార్పొరేషన్ ఖజానాకు చేరాల్సిన నిధులు కొంతమంది సొంత ఖాతాలకు మళ్ళించుకుంటున్నారుని అన్నారు. జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు ముఖ్యమైన పత్రాలు మంజూరు చేయాలంటే ప్రజలు అధికారుల చేతులు తడపాల్సి రావడం బాధాకరమన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం లంచావతారులుగా మారారని, నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఆదాయ పన్ను వసూళ్ల కోసం ప్రచారం చేపట్టిన ఆటోలకి రూ.17.14 లక్షలు చెల్లించారంటే అవినీతి ఏస్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. నగరంలో చెత్తసేకరణ కోసం ఉపయోగించే 50 లీటర్ల డస్ట్ బిన్ల కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగిందని, రూ.29,18,400 ఖర్చు చేసి డస్ట్ బిన్ల కొనుగోలు చేసిన అధికారులు.. పాత వాటిని ఎక్కడకు తరలించారో చెప్పాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని సప్తగిరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, బిసి సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేశాక్ ,తవనంపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

- వచ్చేది ప్రజలకు మేలు చేసే చంద్రన్న ప్రభుత్వం
- అన్ని వర్గాలకూ న్యాయం చేసేలా మినీ మేనిఫెస్టో
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



అనంతపురం (చైతన్యరథం): ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని.. మరో మూడు నెలల్లో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం వస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆర్ఎన్ఆర్ కాలనీ, సిండికేట్ నగర్‌లోని అనంతపురం -ఉరవకొండ మెయిన్ రోడ్డు కుడివైపు, రామకృష్ణపురం కాలనీ లలో ఆమె పర్యటించారు. స్థానిక, మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో కు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అలాగే ఏ ఇంట ఎంత మందికి పథకాలు అందుతాయి. దాని ద్వారా ఎంత లబ్ధి జరుగుతుందన్నది వివరించే ప్రయత్నం చేశారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని మినీ మేనిఫెస్టో రూపొందించారని ఈ సందర్భంగా సునీత తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉపయోగపడే విధంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతినెల 1500 సాయం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం కార్యక్రమం వంటివి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం, నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగ భృతి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పన వంటివి ఉన్నట్లు తెలిపారు. మరోవైపు బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని కూడా తీసుకొస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కేవలం కొంతమందికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించి అందరికీ ఏదో లబ్ధి చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. సీఎం జగన్ రైతులకు ఇన్సూరెన్స్, మహిళలకు ఆసరా పంపిణీ పేరుతో జిల్లాకు వచ్చి బటన్ నొక్కి వెళ్లారని.. చాలామందికి డబ్బులు పడలేదన్నారు. పైకి మాత్రం అందరికీ డబ్బు వేసుకుంటున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఇలాంటి మోసపూరిత మాటలతో ఇంకా ఎన్ని రోజులు ప్రజలను మభ్య పెడతారని ఆమె ప్రశ్నించారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని సునీత అన్నారు.

# కోటి యాభై లక్షల కార్మికుల పొట్టగొట్టిన జగన్

- మండిపడ్డ టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు
- కదిరిలో చంద్రన్న బస్సు యాత్ర



కదిరి (చైతన్యరథం): ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... తన అసమర్థ నిర్ణయాలతో కోటి యాభై లక్షల మంది కార్మికులను రోడ్డున పడేశారని టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు వ్యాఖ్యానించారు. టెక్కలి నుంచి కుప్పం వరకు చేపట్టిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర శుక్రవారం కదిరి నియోజకవర్గంలో పర్యటించింది. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ... కార్మికుల శ్రమ తెలిసిన నాయకుడు చంద్రబాబు అని అన్నా రు. భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, పంచకుల వృత్తుల కార్మికులను రోడ్డున పడేసిన సీఎం జగన్ రెడ్డిని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. కార్మికులకు అతిపెద్ద పండుగ అయిన మేడేను రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు అధికారికంగా నిర్వహించలేదని, టీడీపీ ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు ఇచ్చిన చంద్రన్న బీమా పథకాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టి కార్మికుల కడుపుకొట్టిందన్నారు. టీడీపీ హయాంలో కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా పథకం అండగా నిలిచేదని, 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్నవారు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షలు, సహజ మరణమైతే కుటుంబానికి 2 లక్షలు ఇచ్చే వారని అన్నారు. బీమా మిత్రలు నెలలోపే సాయం అందించేవారని, అసంఘటిత రంగ కార్మికులను ప్రాతిపదికగా తీసుకుని 2.54 కోట్ల మందికి టీడీపీ ప్రభుత్వం బీమా వర్తింప చేసిందన్నారు. కానీ వైసీపీ అధికారంలోకొచ్చాక..బీమా పథకానికి వైఎస్సార్ పేరును చేర్పించిందని, కుటుంబంలోని సంపాదించే వ్యక్తి అనే నిబంధనను తీసుకు వచ్చి బీమా వర్తించే వారి సంఖ్యను కుదించిందన్నారు. సహజ మరణానికిచ్చే ఆర్థిక సాయాన్ని లక్షకు తగ్గించడమే కాకుండా పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తోందన్నారు. బాబు ష్యూరిటీ -కార్మికుల భవిష్యత్తు గ్యారెంటీ అని అహంకారి పోవాలి ఆత్మగౌరవం రావాలి అంటూ ఈ సందర్భంగా ఎన్టీయూసీ సభ్యులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.

# పాకాల దశ, దిశ మారుస్తా

- అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు అమ్మచెరువు పనులు ప్రారంభిస్తా
- మహిళల ఉపాధి కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పుతా
- రైతుల కోసం దామలచెరువులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు
- బీసీలు వేసిన పునాదులపై నిలబడ్డ పార్టీ టీడీపీ
- జయహో బీసీ సభలో పులివర్తి నాని



చంద్రగిరి (చైతన్యరథం): ఒక్క అవకాశం ఇస్తే పాకాల మండల దశదిశ మారుస్తానని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శుక్రవారం పాకాల మండలం, ఊట్లవారిపల్లెలో జరిగిన జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివర్తి నాని, జనసేన ఇన్చార్జి దేవర మనోహర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బీసీలకు పెద్దపీట వేశారని, తర్వాత నారా చంద్రబాబునాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. బీసీలు వేసిన పునాదులపై నిలబడ్డ పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. పార్టీలో బీసీలకు పెద్దపీట వేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించారన్నారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం 24 శాతం తగ్గించిందన్నారు. అ పది శాతం రిజర్వేషన్లు కొనసాగి ఉంటే 16,480 పదవులు బిసిలకు దక్కేవన్నారు. తెలుగుదేశం పార్టీ 13 కార్పోరేషన్స్ ద్వారా 50 నుంచి 150 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెడితే వైసీపీ ప్రభుత్వం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూపాయి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు అమ్మచెరువు పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో మహిళలు ఉపాధి కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువచ్చారని, అలాగే దామలచెరువులో కూడా మహిళల కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తానని చెప్పారు. నేంద్రగుంట, పెనుమూరు డబుల్ రోడ్డు, దామలచెరువు రోడ్డు మరమ్మతులు, మ్యాంగో నగర్ లో రైతుల విశ్రాంతి కోసం నివాస సముదాయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఆసుపత్రి నిర్మించారు.. అయితే వైద్యులు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకాల రైల్వే జంక్షన్ అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు. అభివృద్ధి పరిస్తే పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. తుడా లో జరుగుతున్న అవినీతిపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరితే ఇవ్వలేదన్నారు. తుడా నిధులను అందినకాడికి దోచుకునన్నారని ఆరోపించారు . 2014లో గెలిచిన ఎమ్మెల్యే అధికారం లేక అభివృద్ధి చేయలేకపోయనని చెప్పారు. 2019లో గెలిచి పత్తా లేకుండా పోయారన్నారు. చెవిరెడ్డి కుటుంబ పాలనలా నా ఇంట్లో కుటుంబ పాలన ఉండదని మరో సారి స్పష్టం చేశారు. ఒక్క అవినీతికి పాల్పడినా పాకాల ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డికీ నాలుగు పదవులు ఉంటే... 5 వేల కోట్లు అక్రమ సంపద కూడబెట్టుకున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లను ఇబ్బందులు పెట్టి కానుకలు ఇస్తున్నాడని... బట్టలు అంటాని ఇచ్చాడని.. ఆయన ఇచ్చేదంతా ప్రజల డబ్బునన్నారు. ఎర్రచందనం ఇసుక, మఠం భూములు, గంజాయి అమ్మకాలతో విపరీతంగా సంపాదించిన ఆయన ఈసారి ఓటుకు 5 నుంచి 10 వేల రూపాయలు ఇస్తారన్నారు. ఓటుకు డబ్బులు ఇస్తే చాలనుకుంటున్న ఎమ్మెల్యే కు ఈసారి ఖచ్చితంగా ఓటర్లు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చెయ్యి

## కేశినేని నానికి ఎమ్మెల్యే గద్దె సవాల్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): ఎం.పిగా కేశినేని నాని పోటీచేయడం వల్లే తూర్పు నియోజక వర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచానని, కేశినేని నాని లేకపోతే తాను జీరో అన్న కేశినేని నాని ఒక్కసారి ఇండిపెండెంట్గా పోటీ చేసి ఆయన శక్తి ఎంటో విజయ వాడ ప్రజలకు చూపించాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ కేశినేని నానికి విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం ఉదయం అశోక్ నగర్లోని తూర్పు తేదేపా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశం లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాదారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ కేసినేని నాని తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుదు ఎన్నో సందర్భాల్లో గద్దె రామమోహన్ మంచి నాయకుదని, గద్దె రామమోహన్ ను ఆదర్శంగా తీసుకునే తాను ఎం.పిగా పనిచేస్తున్నానని, గద్దెకు ఏకలవ్య శిష్యుదనని చెప్పిన కేశినేని నాని ఆ మాటలను మర్చిపోయారా? అని గద్దె రామమోహన్ ప్రశ్నించారు. తూర్పు వైకాపా ఇన్చార్జి గురించి గతంలో కేశినేని ఏమి మాట్లాదారో అందరికీ తెలుసని, రాష్ట్రంలో వైకాపా ఓడిపోయే మొట్టమొదటి సీటు విజయవాడ తూర్పని కేశినేని ఎన్నిసార్లు అన్నారో విజయవాడ ప్రజలకు తెలుసన్నారు. పార్టీ మారినంత మాత్రాన వ్యక్తిత్వం మారిపోతుందనటానికి కేశినేని నాని దిగజారుదు వాఖ్యలే నిదర్శనమన్నారు. గతంలో తాను గన్నవరంలో ఇండిపెండెంట్గా పోటీచేసి గెలిచా ను కాబట్టి కేశినేని నాని ఇప్పుదు ఇండిపెండెంట్గా పోటీచేయమని కోరదం లేదని ఆయనపై ఉన్న అభిమా నంతోనే ఆయన శక్తిని చూసేందుకు ఇండిపెండెంట్గా పోటీచేయమని కోరుతు న్నానన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని, జగన్కు అభివృద్ధి అంటే ఎంటో తెలియదని చెప్పిన మాటలను కేశినేని నాని మర్చిపోయారా? అని ప్రశ్నిం చారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం ఎప్పుదు మొదలైం దనేది నగర ప్రజలందరికీ తెలుసని, తెదేపా ప్రభుత్వంలో రిటైనింగ్ వాల్ను సగభాగం 2.3 కిలో మీటర్లు పూర్తి చేయడం జరిగిందనడానికి కేశినేని నానినే సాక్ష్యమన్నారు. రిటైనింగ్ వాల్ కళ్ళకు కనబడేదని, దాన్ని ఎవరూ దాయలేరని, ఏ ప్రభుత్వం ఎంత నిర్మించిందో అందరి కీ తెలుసన్నారు. తాను ఏనాడు వ్యక్తిగత విమర్శలు చేయలేదని, గతంలో కేశినేని నాని అనేక సార్లు జగన్ను వ్యక్తిగతంగా మాట్లాదారని, రాక్షసుదని సంబోధించారని అటువంటి వ్యక్తి ఇప్పుదు దేవుడు ఎలా అయ్యాడో కేశినేని నాని చెప్పాలన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు కళ్ళులేని వారికి కూడా ఆయన విశ్వరూపాన్ని చూపించారని, అలాగే కేశినేని నాని కూడా ఇండిపెండెంట్గా పోటీ చేసి ఆయన విశ్వ రూపాన్ని చూపించాలన్నారు. ఈ సమావేశంలో ముమ్మనేని ప్రసాద్, నందిపాటి దేవానంద్, అబ్దుల్ ఖాలిక్, రత్నం రమేష్, చలసాని రమణ, పడాల గంగాధర్ తదితరులు ఉన్నారు.

# మీరైనా న్యాయం చేయండి

## గవర్నర్‌ను కలిసిన కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడు



విజయవాడ: కోడికత్తి కేసులో గత ఐదేళ్లుగా జైల్లో ఉన్న నిందితుడు జనుపల్లి శ్రీను విడుదల కోసం పోరాదుతున్న అతడి కుటుంబ సభ్యులు శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిశారు. తమకు న్యాయం చేయాలంటూ శ్రీను తల్లి, సోదరుడు సుబ్బరాజు.. గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాదుతూ, ఈ కేసులో ముఖ్యమంత్రి జగన్ కోర్టుకు హాజరై సాక్ష్యం చెప్పేలా చూడాలని గవర్నర్ ను కోరినట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి సాక్ష్యం చెబితే శ్రీను బయటికి వస్తాదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కోడికత్తి శ్రీను కుటుంబానికి దళిత సంఘాలు, ఇతర ప్రజా సంఘాలు అండగా నిలిచాయి. గవర్నర్‌ను కలిసిన వారిలో సమతా సైనిక్ దళ్, అఖిలపక్ష నేతలు కూడా ఉన్నారు. కోడికత్తి కేసులో జగన్ సాక్ష్యం చెప్పకుండా జాప్యం చేస్తుండడంతో, శ్రీను జైల్లోనే మగ్గిపోతున్నాదని వారు గవర్నర్‌కు వివరించారు. ఏపీలో దళితులపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయంటూ వివిధ ఘటనలను వారు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.

**ఇలాంటి కేసు ఎప్పుడూ చూడలేదు: వర్ల**

కోడికత్తి కేసు వ్యవహారంపై రాజ్‌భవన్‌కు వచ్చిన వారిలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య కూడా ఉన్నారు. ఆయన మీడియాతో మాట్లాదుతూ, దేశ చరిత్రలో ఇలాంటి కేసు ఎప్పుడూ చూడలేదని అన్నారు. జగన్ కుట్రపూరితంగానే శ్రీనును ఈ కేసులో ఇరికించారని ఆరోపించారు.

# బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

## బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య



**హిందూపురం (చైతన్యరథం):** బీసీల అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య అన్నారు. నియోజకవర్గం,చిలమత్తూరు మండల కేంద్రంలో నియోజక వర్గ ఇంచార్జ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల ప్రకారం జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది రంగయ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అన్ని విధాల పెద్దపీట వేసిందన్నారు.

బీసీల జీవన విధానాన్ని మెరుగుపరచడంలో బీసీ సబ్ ప్లాన్ లను ఏర్పాటు చేసి ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీల ఓట్లతో గద్దెనెక్కి బీసీలకు మొండి చేయి చూపిందన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి.. మన అధినేత చంద్రబాబు నాయుదుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన అన్నారు.

# పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం ధ్యేయం

## 578 రోజులుగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 578 రోజులుగా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్‌లో అన్న దాన మహా యజ్ఞం కొనసాగుతున్నది. టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్‌కి జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుదు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ విజయవాద పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 578వ రోజు నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 1428 మంది కదుపునిండా భోజనం చేశారు. టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన



కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ,కేళీ నాగేశ్వరరావు,షేక్ షరీఫ్, ఈమని చిట్టి ,దేవులపల్లి రామస్వామి ఆధ్వర్యంలో ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం లో షేక్ అక్బర్, నరి,కుంభ కోటి, సూరా సతీష్, కాటగాని స్వామి,కుంభ కోటి,సర్వేపల్లి శ్రీనివాస్, శ్రీనివా సరావు, వేటవెంకయ్య, మెకానిక్ సత్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితురాలు వరలక్ష్మికి రూ.10 వేలు ఆర్థిక సహాయం

## నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గ్రామ నాయకులు సమక్షంలో..



**అనపర్తి (చైతన్యరథం):** రంగంపేట మండలం నల్లమిల్లిలో అగ్ని ప్రమాదంలో ఇళ్ళు దగ్ధమైన వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి, నల్లమిల్లి టీడీపీ గ్రామ శాఖ సౌజన్యతో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం, సుమారు రూ.6 వేలు విలువ కలిగిన నిత్యా వసర వస్తువులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి, నల్లమిల్లి గ్రామ నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి పోతురాజు, మండల పార్టీ తెలుగు రైతు అధ్యక్షులు రాంబాబు,గ్రామ పార్టీ అధ్యక్షుదు గోవింద్ గారు,దుర్గాప్రసాద్, దుర్గారావు, బాలయ్య, సతీష్, మట్టా శ్రీను,జనసేన నాయకులు, గ్రామ నాయకులు పాల్గోన్నారు.

# జగన్‌ను గద్దెదించడానికి జనం సిద్ధం



## - మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల (చైతన్యరథం) : రాష్ట్ర ప్రజానీకం కూడా జగన్‌రెడ్డిని దించడానికి సంసిద్ధం అంటున్నారని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమములో భాగంగా కంచికచర్ల టౌన్ గొట్టుముక్కల రోడ్డు నందు స్థానిక తెదేపా నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన బాబు ష్యూరిటీ బాండ్లను తంగిరాల సౌమ్య ప్రజలకు అందజేసి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాదుతూ.. ఒక్క అవకాశం అంటూ.. అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులలోకి నెట్టేశాడు. ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడు. జగన్ అండ్ కో టీం మళ్ళీ ప్రజలను మాయ మాటలతో మోసం చేసేందుకు వస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై దొంగ కేసులు పెట్టడం, హింసించడం తప్ప ఈ రాష్టానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. రాష్ట్ర ప్రజానీకం ఈ నాలుగేళ్ళ 9 మసాల కాలంలో ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి పాలనతో రాష్ట్రాన్ని విడిచిపెట్టే పరిస్థితికి వచ్చారు.

నారా చంద్రబాబునాయుదు ప్రకటించిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజానీకానికి వారి జీవితాలపై ఒక భరోసా ఏర్పడింది.. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఈ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండాలి. జనసేన తెలుగుదేశం పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుతోనే ఈ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రజానీకం పూర్తి విశ్వాసంతో ఉన్నారు.

### చింతలపూడి ఎత్తిపోతల పథకంతో

# నూజివీడు మెట్ట సస్యశ్యామలం

## 5న చింతలపూడిలో జరిగే రా.. కదలిరా... సభను జయప్రదం చేయండి: ఆళ్ల

నూజివీడు (చైతన్యరథం): నియోజకవర్గంలోని నాలుగు మండలాల మెట్ట ప్రాంతంలో ఉన్న 50 వేల ఎకరాలు రాబోయే చింతలపూడి ఎత్తిపోతల పథకంతో సత్య శ్యామల మవ్వబోతున్నదని సీనియర్ టీడీపీ నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దిశ దిశ నిర్దేశంతో ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో ఈనెల 5వ తేదీన చింతలపూడి లో జరిగే రా.. కదలిరా... సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపీ పరిశీలకులుగా హాజరైన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ఎడమ కాలువ మూడవ జోన్ లో చివరి ప్రాంతానికి సాగునీరు రాని పరిస్థితిలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గోదావరి జలాలను ఉమ్మడి కృష్ణా జిల్లాలోని తిరువూరు, మైలవరం, గన్నవరం, నందిగామతో పాటు నూజివీడు మెట్ట ప్రాంతానికి తీసుకురావడానికి చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రూపొందించి రూ.4,909 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2019 నాటికి రూ.3,450 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పూర్తి చేశామని,



ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని అటకెక్కించి పనులు నిలుపుదల చేయడంతో ఈ ప్రాంతం రైతులు లక్షల కోట్ల పంటలను నష్టపోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో నూజివీడు నియోజకవర్గ రా.. కదలిరా... సభ పరిశీలకులు, మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గింజుపల్లి రమేష్ వివిధ మండలాల పరిశీలకులు దొంతు చిన్నా, చిరుమామిళ్ల సూర్యం తదితరులు ప్రసంగించి చింతలపూడి రా.. కదలిరా... సభను జయప్రదం చేయడానికి నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశ దిశ నిర్దేశం చేశారు.

## క్లస్టర్స్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ పూర్తి



- మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఒంగోలు నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లతో ఇంటిగ్రేటెడ్ ట్రేనింగ్ ఏర్పాటు చేశారు. ఒంగోలు నగరంలోని కొత్తపట్నం ఒంగోలు నగర, మండల ఇంచార్జిలతో బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్స్ త్వరగా పూర్తి చేయటం, టెలిగ్రామ్ బాట్ ఇన్‌స్టాలేషన్, కొత్తగా వచ్చిన ఓటర్ లిస్ట్ ఒక్కసారి ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవడం, 60 ఓట్లకు ఒకరిని కుటుంబ సాధికార సభ్యులుగా నియమించుకోవడం వంటి అంశాలు మీద ట్రైనింగ్ ఏర్పాటు చేసుకొని ఇంచార్జిలకు వివరించడం జరిగినది. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ప్రతిఒక్క ఇంచార్జి కూడా వున్న టెక్నాలజీ అందిపుచ్చుకొని ముందుకు పోవాలని సూచించడం జరిగినది. ప్రతి ఒక్క ఇంచార్జి కూడా మీ పరిధిలో ఓట్ల వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేసుకొని,దొంగ ఓట్లును గుర్తించడం, కొత్త ఓటర్లను చేర్పించడం త్వరగా చేయాలనీ సూచించడం జరిగినది. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్య త్తుకు గ్యారెంటీ బాబు ష్యూరిటీ బాండ్స్ కార్యక్రమాన్ని ఇంకా చేయని బూత్ లలో త్వరగా పూర్తి చేయాలనీ సూచించడం జరిగింది.

ప్రతి ఇంచార్జి కూడా సోషల్ మీడియా ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసి,వారికి అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని పట్టణ,గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. నగరం, గ్రామాలలో స్థానికం గా ఉన్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ద్వారాబాకుల శ్రీనివాసు లరెడ్డి,జూటూరి కృష్ణ,షైక్ కపిల్ బాషా, బండారు మదన్, దాయినేని ధర్మ, కమ్మ వెంకటేశ్వర్లు,పి. వెంకటేశ్వరడ్డి, గ్రూప్ ట్రేనిర్ గోపు విరంజినేయులు, ఐటీడీ ఇంచార్జి నక్కా శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## దళిత అభ్యున్నతి చంద్రన్నతోనే సాధ్యం



- బాబు ముఖ్యమంత్రి అయితేనే బడుగులకు బతుకు
- పామర్రు టీడీపీ కార్యాలయంలో దళిత నేతలతో వర్ల కుమార్ రాజా సమీక్ష

పామర్రు (చైతన్యరథం): దళిత బడుగుల బతుకులు బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడినీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పామర్రు టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పామర్రు టీడీపీ కార్యాలయంలో దళిత నాయకులతో సమీక్షించారు. దళితుల్ని చంద్రబాబు సొంత కాళ్లపై నిలబెట్టే కార్యక్రమాలు అమలు చేశారు. రుణాలిచ్చి, కార్లు కొనుగోలు చేసి ఉపాధి కల్పించారు. కానీ జగన్ రెడ్డి దళితుల 27 పథకాలు రద్దు చేసి వారి జీవితాలను బుగ్గి చేశాడు. దాడులు దౌర్జన్యాలు హత్యలతో దళితులు బతకాలంటే భయపడే స్థితి కల్పించాడు. ఇలాంటి జగన్ రెడ్డినీ చిత్తుగా ఓడించినపుడే మనకి బతుకు ఉంటుంది అన్నారు. రేపు ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓటమి కోసం ప్రతి దళిత బిడ్డా కష్టపడి పని చేయాలని నేతలకు వర్ల కుమార్ రాజా సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వెంకటేశ్వరరావు, దోవ వేణు,మంతెన రామాంజనేయులు, జమ్మి బాబు, కొల్లూరి బాబ్జి, చిన్న, దగాని లెనిన్,చప్పిడి కిషోర్,పాముల ప్రకాష్, కర్రె ప్రసన్న, మేడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరు 16వ వార్డ్‌లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. నియంత పాలనపై ప్రతి క్షణం పోరాటం చేస్తూ.. రాష్ట్ర భవిత కోసం శ్రమిస్తున్న చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు. కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోడె ప్రసాద్, టీడీపీ - జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఓటుతోనే రాష్ట్ర పున:నిర్మాణం

### యువతకు కడియాల లలిత్ సాగర్ పిలుపు



పల్నాడు జిల్లా (చైతన్యరథం) : దేశం, రాష్ట్రం యొక్క దశ, దిశను మార్చే అస్త్రం ఓటు రాజ్యాంగం కల్పించిన మన హక్కు అని దానితో ఏపిని పున:నిర్మించు కోవాలని యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియాల లలిత్ మాట్లాడుతూ .. దేశం యొక్క దశ, దిశను మార్చే అస్త్రం ఓటు అని, రాజ్యాంగం కల్పించిన ఈ హక్కు ద్వారా ప్రభుత్వాలను, పాలకులను ఎన్ను కునే గొప్ప అవకాశం ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మొదటి సారి ఓటు వేసే యువత రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే, నిరుద్యోగ సమస్యలు, విద్య, వైద్యం, న్యాయం, భద్రత అందించగలిగే వారికే తమ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. యువత తమ తొలి ఓటును తెలివిగా వేయాలని కులం, మతం చూడకుండా నాయకుడి యొక్క సమర్ధతను చూసి ఓటు వేయాలని, నేనొక్కడినే ఓటు వేయకపోతే పోయేదేముందని అనుకోకుండా ఒక్క ఓటే మన భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. యువత కష్టపడి చదివి తెచ్చుకున్న డిగ్రీలకు ఉపయోగం లేకుండా పోతుందని, రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత డ్రగ్స్, మద్యానికి బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రావెల జ్ఞాన కోటేశ్వరరావు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టి.ఎన్.ఎస్. ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకులు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏనుగంటి భార్గవ్ సాయి, ముచ్చు వీరయ్య, శివ కృష్ణ, పఠాన్ అబ్దుల్, బాలాజీ, కోటి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసమే డీఎస్సీ నోటిఫికేషన్



- మండిపడ్డ తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్, జనసేన నాయకులు
- గుంటూరులో కోళ్లను వేలాడదీసి ఖాళీ కంచంలో అన్నం తింటూ వినూత్న నిరసన

గుంటూరు (చైతన్యరథం): తాను అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన జగన్... ఐదేళ్లు తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రపోయి... ఎన్నికలకు నెలరోజుల ముందు 6,100 డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మభ్యపెట్టడమే నని గుంటూరు తెలుగుయువత నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే డీఎస్సీ పేరుతో మరో డ్రామాకు జగన్ రెడ్డి తెర తీశారని మండిపడ్డారు. జగన్ మోసపూరిత వైఖరిని ఎండగడుతూ శుక్రవారం జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో టీఎన్ఎస్ఎఫ్, జనసేన నాయకులతో కలిసి తెలుగుయువత నేతలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కోళ్లను వేలాడదీసి ఖాళీ కంచంలో అన్నం తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ప్రతిఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామని రాష్ట్రంలో 23,000 డీఎస్సీ పోస్టులు ఖాళీలు ఉంటే ఐదేళ్లుగా వాటిని భర్తీ చేయకుండా యువతను మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నెల రోజుల ముందు హడావిడిగా 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ముమ్మాటికి నిరుద్యోగుల్ని మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ మాట్లాడుతూ... తాను అధికారం చేపట్టిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఆనాడు ప్రకటించిన జగన్... అధికారంలోకి వచ్చాక మాటతప్పి మడమ తిప్పారని అన్నారు. రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ లో ప్రకటించినా... జగన్ మాత్రం కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం అదికూడా ఎన్నికలకు నెల రోజులు ముందు ప్రకటించడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనన్నారు. ఐదేళ్లపాటు నిరుద్యోగుల్ని మోసం చేసిన జగన్ కు రాబోయే రోజుల్లో నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలను ఇంతగా మోసం చేసిన ముఖ్యమంత్రి చరిత్రలో లేదని ... నాలుగేళ్ళ పది నెలలు నిద్రపోయి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాబోతున్న తరుణంలో ఇప్పుడు డీఎస్సీ నిర్వహిస్తామని నోటిఫికేషన్లు ఇవ్వడం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకేనన్నారు. నిరుద్యోగుల కోపాగ్నిలో వైసీపీ ప్రభుత్వం భస్మమైపోవడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమిని స్వీకరించటానికి వైసీపీ నేతలు సంసిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టీయూసీ కార్యదర్శి మదమంచి శ్రీనివాస్‌రావు, తెలుగు విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు కుంచకర్ల ధర్మతేజ, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధులు సింగు గోపి కృష్ణ, షేక్ షకూర్, కార్యనిర్వాహక కార్యదర్శులు మన్నెం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు అభివృద్ధికి వైసీపీ ప్రతిబంధకం



- మీ ఇంటి బిడ్డగా ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటా
- వచ్చే ఎన్నికల్లో ఆదరించండి
- గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): నాడు తెలుగుదేశం హయాంలో గిద్దలూరు పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడితే అప్పటి వైసీపీ నాయకులు అడ్డుకున్నారని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ వార్డులో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు వివరించారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ... గిద్దలూరు పట్టణంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి సమస్య పరిష్కారానికి గుండ్లమోటు నుండి పైపు లైను ద్వారా నీరు అందించానని, అదే విధంగా పేద ప్రజలకు ఎన్టీఆర్ టిడ్కో గృహాలను మంజూరు చేశామన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పెన్షన్లు అందించానని, సగిలేరు వాగు మరమ్మత్తులకు నిధులను మంజూరు చేశానని, అనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించానని, పట్టణంలో ప్రతీ వీధికి వంద శాతం సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణాలకు నిధులను మంజూరు చేయిస్తే ప్రజలకు మేలు చేసే అభివృద్ధిని అడ్డుకుంది గిద్దలూరుకు చెందిన వైసీపీ పాలకులు కాదా అని ప్రశ్నించారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు ఏ రోజు అయినా గిద్దలూరు అభివృద్ధి పై దృష్టి పెట్టారా అని, గిద్దలూరు పట్టణంలో రైల్వే గేట్ సమస్యతో ప్రజలు ఇక్కట్లు పడుతుంటే ఈ గుడ్డి ప్రభుత్వానికి, దద్దమ్మ పాలకులకు కనిపించలేదా అన్నారు.. నేను మీ ఇంటి బిడ్డను ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటూ మీకు ఏ సమస్య వచ్చిన మీ ముందుంటానని, గతంలో మీ మద్దతుతో శాసనసభ్యునిగా ఎన్నికై నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో మరొకసారి మీ అందరూ నన్ను ఆదరించాలని, మీ అందరి ఆశీర్వాదంతో గెలుపొంది గిద్దలూరు నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు..

# మేము సైతం సంసిద్ధం : మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 53వ డివిజన్ శారద కాలనీలో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ -జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... 2019 ఎన్నికల్లో అమలు గానీ హామీలతో ప్రజల్ని నమ్మించి జగన్ అధికారంలోకి వచ్చారని అన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ సర్వనాశనం చేశారని అన్నారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప జగన్ ప్రభుత్వం సాధించింది శూన్యమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను, అవినీతిని, రాజధాని విధ్వంసం, యువత జీవితాలను నాశనం చేసిన తీరు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి తాము సైతం సంసిద్ధంగా ఉన్నామని... ఈ రాష్ట్రం నుంచి వైసీపీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా అవినీతిని కక్కిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుడి మెట్ల దయారత్నం,గోళ్ళ ప్రభాకర్, ముప్పవరపు భారతి, పొదిలి వెంకటేశ్వర్లు, గొట్టిపాటి బాబు, కాకర్ల విజయ్, ఆదపల వాసు, మహంకాళీ నరసింహ రావు,ఇరిగి ఆరోగ్య, కటారి సాంబశివరావు, నాయుడు మధు,చిన్నబాల కోటయ్య,పొదిలి రమేష్,కుమార్,ఉప్పుటూరి వెంకటేష్, హఫీజ్, అన్వర్, ఉప్పు శ్రీను, జనసేన నాయకులు కొందూరు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను ఇంటికి పంపటానికి జనం సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దెందులూరు (చైతన్యరథం) : రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి యువతకు భవిష్యత్తు ఇవ్వటం చేతకాని జగన్ రెడ్డి, తన సభల ఆర్భాటాల కోసం నేడు ఇంటర్ విద్యార్థుల జీవితాలతో సైతం ఆడుకుంటున్నారని, త్వరలోనే రాష్ట్రంలోని ప్రతి ఒక్క యువత సహా, వారి కుటుంబ సభ్యులు మొత్తం జగన్‌కి బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు మండలం సోమవరప్పాడులో శుక్రవారం జరిగిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "జగన్ తన సభలకు 'సిద్ధం' అని పేరు పెట్టారని, దాని అర్థం ప్రజలను మళ్ళీ తన అబద్ధాలతో మోసం చేయడానికి, ప్రజలపై కరెంట్ చార్జీలు పెంచి బాదటానికి, రాష్ట్ర వనరులను, ప్రభుత్వ ఆస్తులను దోచుకోవటానికి తాను మళ్ళీ సిద్ధం అని, కల్తీ మద్యం సరఫరా చేసి రాష్ట్రంలో మరింత మంది మరణాలకు కారణం అయ్యి, వాళ్ళ కుటుంబాలు నాశనం అయ్యి రోడ్డున పడేలా చేయటానికి తానూ సిద్ధంగా ఉన్నానని వాటిని భరించటానికి ప్రజలు కూడా సిద్ధమా అని అడగటానికే ఈ సిద్ధం అనే సభలు పెడుతున్నారని చింతమనేని తెలిపారు. దెందులూరులో జరిపే సిద్ధం సభ కోసం ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారని, రాకపోతే ఫించన్లు, ఆసరా రావని భయపెట్టి వారిని తీసుకువచ్చి ఆర్భాటాలు పోతున్నారని, జగన్ దెందులూరు సభకు జనాల్ని తరలించటానికి శనివారం జరగాల్సి ఉన్న ఇంటర్ ప్రధమ సంవత్సరం పర్యావరణ విద్య పరీక్షను సైతం 23వ తేదీకి వాయిదా వేశారని, ఈ మార్పు వల్ల ఆ పరీక్షను రాయాల్సిన 6లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది అని చింతమనేని తెలిపారు. ఇటువంటి వ్యక్తికి బుద్ధి చెప్పటానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమిని భారీ విజయంతో గెలిపించి రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించటానికి ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని చింతమనేని తెలిపారు..

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న జగన్

- విలేకరులు సమావేశంలో లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



విజయవాడ (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడానికి జగన్ రెడ్డి పూనుకున్నాడన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకునే హక్కు నీకు ఎవరు ఇచ్చారని లుక్కా సాయిరామ్ ప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రేపు, మూడవ తారీకు ఏలూరు జిల్లా, దెందులూరు లో జరిగే జగన్ రెడ్డి సిద్ధం రాజకీయ సభకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షను వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల క్రితం నిర్ణయించిన తేదీ ప్రకారం జరగాల్సిన పరీక్షలను కేవలం దెందు లూరులో జరిగే తన సభ కోసం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పది లక్షల విద్యార్థుల భవిష్య త్తును నాశనం చేయడానికి జగన్ రెడ్డి పూనుకున్నాడు అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకునే హక్కు నీకు ఎవరు ఇచ్చారని లుక్కా ప్రశ్నించారు. పరీక్షలకు సన్నద్ధమైన విద్యార్థులను ఆశ్చర్యానికి గురిచేసి నిరాశపరిచాడని అన్నారు. జగన్ రెడ్డికి విద్యావ్యవస్థపై ఎటువంటి అవగాహనలేదని, విద్యార్థులకు అండగా ఉండవలసిన ముఖ్యమంత్రి వారి భవిష్యత్‌తో ఆటలాడుకోవడం జగన్ రెడ్డి నైజం అన్నారు. గతంలో గ్రామాలలో ఉన్న ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఎలిమెంటరీ స్కూల్ లను అన్ని కలిపి వేసి, గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంగా ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు జగన్ రెడ్డి విద్యను దూరం చేశాడని అన్నారు.ఏక ఉపాధ్యాయ పేరుతో స్కూల్లో అన్ని సబ్జెక్టులు ఒకే ఉపాధ్యాయుడు వందల మంది విద్యార్థులకు బోధించే విధంగా నియమించడం జరిగిందని, దీనివల్ల విద్యార్థులకు విద్య నేర్చుకునే అవకాశం ఉండదని, ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారని, వారికి నాణ్యమైన విద్యను అందించలేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరం అయిపోయారు అని అన్నారు.

ఉన్న మాతృభాషను పక్కన పెట్టి, ఇంగ్లీషును నిర్బంధ విద్యగా మార్చి, విద్యార్థులను రెండిటికీ చెడ్డ రేవటిగా తయారు చేసిన ఘనత జగన్ రెడ్డికి దక్కింది అన్నారు.జగన్ రెడ్డి బైజూస్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్లు ఇచ్చారని, కానీ ట్యాబ్లు విద్యార్థులపై కొంత చెడు ప్రభావం పడుతుందని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు అన్నారు. నాడు నేడు పేరుతో స్కూళ్లను అందంగా తీర్చిదిద్దుతానని చెప్పిన జగన్ రెడ్డి ఫోటోలు కోసం మొదటిసారి కార్యక్రమం ప్రారంభించి ఆ పథకాన్ని గాలికి వదిలేసాడు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు జగన్ రెడ్డి చేస్తున్న వికృత చేష్టలను గమనించాలని కోరారు. ఒక్క విద్య వ్యవస్థ కాదు అన్ని రంగాల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందని, రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలంటే తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి తిరిగి చంద్రబాబు గారిని ముఖ్యమంత్రి చేసుకోవడమే మన ముందు ఉన్న మార్గం అని తెలిపారు.

# టీడీపీ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

టిఫిన్ బండ్లను అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): సంక్షేమ పథకాలు అందిస్తున్నానని జగన్మోహన్రెడ్డి ప్రచారం చేసుకోవడమే కాని వాస్తవంగా చాలా మంది అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ అయ్యప్ప నగర్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై జగన్మోహన్రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెల్సుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి అందచేశారు. అనంతరం డి. సూర్యుడికి రూ.25 వేలు విలువ చేసే టిఫిన్ బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు.

## విశాఖ రైల్ జోన్‌కు భూములు కేటాయించకపోవడం దుర్మార్గం

**- జగన్ ప్రభుత్వంపై పాతర్ల రమేష్ ఆగ్రహం**



అమరావతి: ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటూ కపట ప్రేమ ఒలకబోస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. విశాఖ రైల్వే జోన్‌కు మాత్రం భూములు కేటాయించకపోవటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. ఏపీ ప్రభుత్వం భూములు ఇవ్వకపోవటం వల్లనే విశాఖ రైల్వే జోన్ ఆలస్యమవుతోందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టంగా చెప్పారని, దీనిపై ముఖ్యమంత్రి తక్షణం స్పందించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖలో రైల్వే జోన్ నెలకొల్పడానికి సమగ్ర అధ్యయన నివేదిక (డీపీఆర్) సిద్ధంగా ఉన్నదని జగన్ ప్రభుత్వం 53 ఎకరాల భూమి కేటాయించక పోవడం వల్లనే ఏర్పాటు చేయలేదని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విశాఖ రైల్వే జోన్ కు భూములు కేటాయించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కాగా గుంతకల్లు డివిజన్ పరిధిలో 1452 కి.మీ. రైల్వే లైన్ ఉంటే విజయవాడ డివిజన్ పరిధిలో 1065 కి.మీ, గుంటూరు డివిజన్ పరిధిలో 678కి.మీ. మాత్రమే ఉందన్నారు. పెద్ద డివిజన్‌గా ఉన్న గుంతకల్లు డివిజన్‌ను రెండుగా విభజించి, తిరుపతి కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలన్న న్యాయబద్ధమైన డిమాండును పరిశీలించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీల నిధులు రూ. 8.629 కోట్లు మళ్ళించారన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు గ్రామపంచాయతీలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ సచివాలయ వాలంటీర్లను సర్పంచ్ ల ఆధీనంలో తేవాలని, సర్పంచులకు, ఎంపీటీసీలకు జడ్పీటీసీలకు వేతనాలు పెంచాలన్నారు. గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతల పైన వరుస దాడులను ప్రస్తావిస్తూ ఓటమి భయముతోనే వైసీపీ ఈ దాడులకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. వైసీపీకి రాజీనామా చేసిన వారిపై ఆ పార్టీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. నరసరావుపేట, పెద్దకూరపాడు, సత్తెనపల్లిలో తెలుగుదేశం నాయకులపై దాడులకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు, టీడీపీ నేతలపై దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ ను మంత్రి మేరుగు నాగార్జున విమర్శించడాన్ని పాతర్ల ఖండించారు. రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతుంటే నోరు మెదపని నాగారున, లోకేష్‌ను విమర్శించటం ఏమిటని ప్రశ్నించారు. లోకేష్‌ను విమర్శించే స్థాయి నాగార్జునకు లేదన్నారు. లోకేష్ పై నాగార్జున పిచ్చివాగుడు ఆపాలని, లేకుంటే తగిన బుద్ధి చెబుతామని రమేష్ హెచ్చరించారు.

## భారీగా బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ

**ఎమ్మెల్యే వేగుళ్ల పర్యటనకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు**

**కేశవరానికి రానివ్వమన్న వైసీపీ నాయకుల జాడేది ?**

**గ్రావెల్ కొండను మింగేశారు: ఎ**



**మండపేట (చైతన్యరథం):** మండపేట మండలం కేశవరంలో 5వ రోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో శుక్రవారం టిడిపి శ్రేణులతో కలసి క్లష్టర్ 1లో యూనిట్ 2లో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మంగళ హారతులు ఇస్తూ అహ్వానిస్తున్నారని అన్నారు. ఈ పర్యటనలో ప్రజలు అనేక సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల నుండి తూ తూ మంత్రంగా పరిపాలన చేశారు తప్ప మండపేట నియోజకవర్గ ప్రజలకు తోట త్రిమూర్తులు చేసిందేమి లేదన్నారు. కేశవరం గ్రామంలో 14 ఎకరాల గ్రావెల్ కొండను పోలీస్, ప్రభుత్వ సహకారంతో తోట దోచేసిన సంగతి అందరికీ తెలుసునన్నారు. సుమారు రెండున్నర నెలలు నుండి గ్రావెల్ దోపిడి చేస్తూ సుమారు 35 కోట్లు తోట త్రిమూర్తులు భోంచేశారని దుయ్యబట్టారు. సుమారు 5 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి పన్ను రూపేన చెల్లించాల్సి ఉండగా వాటిని కూడా తోట తిమింగళం మింగేసిందన్నారు. ఈ అక్రమ గ్రావెల్ తవ్వకాలను పరిశీలించటానికి వెల్తున్న తనను, మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ ను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టారు తప్ప గ్రావెల్ తవ్వకాలను మాత్రం అపుచేయించలేదన్నారు.

కేశవరం గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 384 ఇండ్ల పట్టా దారులు అందరూ మీరు కేశవరం వస్తే రాళ్లు, కోడిగుడ్లు తో కొట్టటానికి సిద్ధంగా ఉన్నారు రండి... రండి... అని ఒక ప్రక్క రానివ్వకుండా పోలీసులను అడ్డంపెట్టి దొంగ చాలెంజ్ లు చేసిన తోట 5 రోజుల నుండి "బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో కేశవరంలో పర్యటిస్తుంటే రాళ్లు, కోడిగుడ్లు తో కొట్టటానికి సిద్ధంగా ఉన్నారన్న తోట జనం ఏమైపోయారన్నారు. లబ్దిదారులను బెదిరించి, ప్రక్క గ్రామాల నుండి కిరాయి మనుషులను పెట్టుకుని గ్రావెల్ కొండ వద్ద దిష్టిబొమ్మలు ఏ రకంగా అపహాస్యం చేయించారో మీ బాగోతం మొత్తం ఇండ్ల పట్టాల లబ్ధిదారులు తెలియజేశారన్నారు. ఇదే విధంగా వీళ్ళ నాయకుడు జగన్మోహన్ రెడ్డి కూడా వైజాగ్ లో జరిగిన "సిద్ధం" అనే ఒక దిక్కుమాలిన సభ ఒకటిపెట్టి ఆ సభలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మలు పెట్టి బాక్సింగ్ గుద్దులు గుద్దించి సునకానందం పొందుతున్నారని, జగన్, తోట ఇద్దరూ దొందు దొందే నని విమర్శించారు. ఎవర్ని చూసి ఎవరు నేర్చుకున్నారో అర్ధంకావటం లేదన్నారు.

తోట దోపిడీకి సొంత సామాజిక వర్గం వారే సిగ్గుతో తలలు పట్టుకుంటున్నారన్నారని విమర్శించారు. గతంలో సంగిత వెంకట రెడ్డి, వల్లూరి నారాయణమూర్తి, వి.వి.ఎస్.ఎస్.చౌదరి, బిక్కిన కృష్ణార్జున చౌదరి వంటి ఎంతోమంది నాయకులను చూసాం కాని తన స్వార్ధం కోసం ఎంతకైన తెగించే తోట లాంటి నాయకున్ని చూడలేదన్నారు.

తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వం రావటం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. సంకీర్ణ ప్రభుత్వం రాగానే తోట తిన్నది మొత్తం కక్కిస్తామని ఎమ్మెల్యే అన్నారు. తోట త్రిమూర్తులు లాంటి దోపిడీ దారుడు మనకి కావాలా మండపేట నియోజకవర్గ ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలన్నారు. కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొట్టం తప్ప నియోజకవర్గంలో తోట చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లో నిర్మించిన అంగన్ వాడీ భవనములు కాని, కమ్యూనిటీ హాల్స్ గాని ఈ వైకాపా ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాలలో పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. ఇదేనా వైకాపా చేసిన అభివృద్ధి, సంక్షేమం అని దుయ్యబట్టారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తోటకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. విజ్ఞులైన ప్రజలందరూ ఆలోచించి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు నివ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీలను అణగదొక్కిన జగన్ రెడ్డి

- వైసీపీ పాలనలో బీసీలపై పెరిగిన దాడులు
- జయహో బీసీ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- ఓటమి ఖాయమని నిర్ధారణకు వచ్చిన జగన్
- టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



**వినుకొండ (చైతన్యరథం):** ఒక్క ఛాన్స్ అని నమ్మించి గద్దెనెక్కిన జగన్ రెడ్డి బీసీలను అణగదొక్కి ద్రోహం చేశాడని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం మండల కేంద్రమైన శావల్యాపురం లో జరిగిన జయహో బీసీ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన జీవి అంజనేయులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి లక్షల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి మేక వన్నె పులిని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని తెలిసి ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డి దేవునిపై భారమని చెప్పడం ప్రజలకు తేటతెల్లమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 ఎమ్మెల్యే స్థానాలు మార్చేందుకు వైసిపి సిద్ధమైన ప్రజలు జగన్ రెడ్డిని మార్చేందుకు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. తల్లి చెల్లిని తరిమివేసి వారికి అన్యాయం చేయడమే కాక, అడ్డమని బాబాయిని తొలగించిన ప్రబుద్ధుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. మరో చెల్లి సునీతను అనేక ఇబ్బందులు పెడుతున్నారని, ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల నియమితులు కాగానే జగన్ సినిమా అర్థమైందని అద్దేవా చేశారు. ఓటమి ఖాయమని జగన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చి దేవుడు దయ అని భారం వేయడంతో వైసీపీ ఎమ్మెల్యేలు ఎంపీలు ఎవరి దారి వారు చూసుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి బీసీలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించి జగన్ రెడ్డి బీసీలకు ద్రోహం చేశాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు చెందిన 30 పథకాలకు పైగా వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు.. వైసిపి పాలనలో బీసీలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక రూపాయి కూడా కేటాయించలేదని, ఆయా కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకుండా జగన్ రెడ్డి బీసీలను అవమానపరిచారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన సంయుక్తంగా 167 ఎమ్మెల్యే స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీసీలకు టిడిపి కొండంత అండగా ఉంటుందని, వినుకొండ నియోజకవర్గంలోని బీసీ లందరికీ తాను అండగా ఉంటానని బీసీలంతా ఐక్యంగా ఉండి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన మనవి చేశారు. ఇంకా జాతీయ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా బీసీ కమిటీ టీడీపీ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ..నాలుగున్నర ఏళ్ల వైసీపీ పాలనలో బీసీలు ఆర్థికంగా బలహీన పడటమే కాకుండా బీసీలపై భౌతిక దాడులకు పాల్పడిన ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. బీసీ సామాజిక వర్గాల పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు నాడు చంద్రబాబు నాయుడు విదేశీ విద్య పథకం ద్వారా పది లక్షల రూపాయలు సాయం అందించడం జరిగిందని, కార్పొరేషన్ల ద్వారా రుణ సౌకర్యం కల్పించి బీసీల అభ్యున్నతికి టిడిపి పాటుపడిందన్నారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి 16 వేల మంది బీసీలు పదవులు కోల్పోవడానికి జగన్ రెడ్డి కారకుడని ఇటువంటి నీచమైన వ్యక్తిని బీసీలంతా ఐక్యంగా తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపాలని కోరారు.

## నియోజకవర్గంలో ఎన్నికల శంఖారావాన్ని పూరించిన కన్నా

**- సత్తెనపల్లిలో ఇంటింటి ప్రచారం**

**సత్తెనపల్లి (చైతన్యరథం):** రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన వైసీపీ పాలకులు దోచుకోవడం... దాచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలోని 11వ వార్డు నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. మొదటిగా కాలువ గట్టు వద్ద ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమిని గెలిపించాలని కోరారు. మహాశక్తి పథకం ద్వారా మహిళా సాధికారత చేకూర్చడంతో పాటు తల్లికి వందనం కింద ఆడబిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ.15,000 ఇవ్వనున్నామన్నారు. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం చేస్తామని వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి అందిస్తామని తెలిపారు. బీసీ రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. పేదరికం రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని కన్నా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




TEAM YELLOW
సలహాలకు
680 కోట్లా ?
సజ్జలకే రూ. 140 కోట్లు
ప్రభుత్వ సలహాదారులకు రూ. 680 కోట్ల వ్యయం
89 మందికి అంత ప్రజాధనం వెచ్చించడం అవసరమా?
జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ధ్వజం
లక్షమంది అంగన్ వాడీలకు రూ.50 కోట్లు ఇవ్వలేరు
ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు
సలహాదారులకు మాత్రం వందల కోట్లు
సీఎం
సలహాదారులు